18 . 04. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి : 07 సంచిక : 305 , పేజీలు : 12 వెల : రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



గిరాగాని క్రాంతి కుమార్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ ఆదిలాబాద్ డీటీసీ పుల్లేంల రవీందర్ గౌడ్



## సోనియాగాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అనలేదా?

3లో



## ప్రజాస్వామ్య విజయం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో

## 'మహిళల రిజర్వేషన్'కు వాళ్లు వ్యతిరేకం: అమిత్ షా

3లో



## ఇవాళ రాహుల్ గాంధీ, ఖర్గే ఒక జాతీయ విపత్తును

# అడ్డుకున్నారు

- భారతదేశ చరిత్రలో సువర్ణదినంగా పేర్కొన్న రేవంత్ రెడ్డి
- నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన వారికి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- స్టాలిన్, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ సహా పలువురికి ధన్యవాదాలు తెలిపిన సీఎం

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ (డీలిమిటేషన్) బిల్లు వీగిపోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక రోజని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై ఓ జాతీయ విపత్తును నివారించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా అభివర్ణించిన ఆయన, వాటిని ఓడించేందుకు ఐక్యంగా నిలిచిన మిత్రపక్షాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రే, లాలూ ప్రసాద్ యాదవ్, హేమంత్ సోరెన్, ఫరూక్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో విపక్షాలన్నీ కలిసికట్టుగా నిలబడ్డాయని కొనియాడారు. చివరగా 'జై హింద్' అంటూ తన పోస్టును ముగించారు.



2 రేవంత్ రెడ్డి



## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త... హర్మూజ్‌ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

- హర్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్
- లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు
- నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హార్ముజ్ ను పూర్తిగా తెరిచినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి శుక్రవారం అధికారికంగా వెల్లడించారు. "లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా,

మిగతా 2లో



2లో

## బీసీ మహిళా రిజర్వేషన్ కోసం... పసిపాపతో ప్రొఫెసర్ తల్లి పోరాటం

- ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా డాక్టర్ సల్లా సౌజన్య ఉద్ధృత ఉద్యమం
- సోషల్ మీడియాలో వైరల్... పలువురి ప్రశంసలు



2లో

## మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర : కేంద్రంపై రాహుల్ ధ్వజం

- మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం : రాహుల్

## దక్షిణాదికి అన్యాయం జరగదు.. రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి



2లో

- డీలిమిటేషన్ విషయంపై ప్రజలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయన్న కిషన్ రెడ్డి
- అన్ని రాష్ట్రాలకు మోదీ సమన్యాయం చేస్తారని వ్యాఖ్య జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని వెల్లడి
- హైబ్రిడ్ ఫార్ములాను రేవంత్ చేత ఒవైసీ చెప్పించారని విమర్శ

## మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..



- మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని మా పార్టీ డిమాండ్ చేసింది..
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..దాని ఫలితమే శుక్రవారం రోజున పార్లమెంట్ లో మహిళా బిల్లు విగిపోవడం.. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని మా పార్టీ డిమాండ్

మిగతా 3లో

## 'ఏరోస్పేస్' వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ...



2లో

- ప్రస్తుత సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఎకో సిస్టం' అభివృద్ధి
- ఆర్అండ్ డీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్ అండ్ కాంప్లియెన్స్ పై ప్రత్యేక దృష్టి
- 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

## బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయండి.



2లో

## 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి...



2లో

- 5 శాతం నూకతో బాయిల్డ్ రైస్ సరఫరాకు సిద్ధం...
- పాత బకాయిలు రూ.1,468.96 కోట్లు విడుదల చేయండి...
- పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి



3లో

## 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం...

# ఇవాళ రాహుల్ గాంధీ, ఖర్గే ఒక జాతీయ విపత్తును అడ్డుకున్నారు: రేవంత్ రెడ్డి

కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు.వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్ కు గాను యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు.దేశ రాజధాని ఢిల్లీలో ఒక ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే పరిటాల సునీత సహా పలువురు మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వక ంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను పరిటాల సునీత తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేయడంతో అవి వైరల్ అయ్యాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై చర్చించేం దుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల కోసం వివిధ పార్టీల నేతలు ఢిల్లీకి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో రేవంత్ రెడ్డి, టీడీపీ మహిళా ఎమ్మెల్యేల మధ్య ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి సంబం ధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ప్రస్తుతం టీడీపీ కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉండగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇలా భిన్న రాజకీయ ధ్రువాలకు చెందిన నేతలు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యేగా కొనసాగిన నేపథ్యంలో పాత పరిచయాల కారణంగానే మర్యాదపూర్వక భేటీ అని భావిస్తున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగానే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి బ్యారేజీల ప్రస్తుత స్థితిగతులపై అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల పునరుద్ధరణ పనుల కోసం ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కల్నల్ పరీక్షిత్ మెహ్రాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బ్యారేజీల తనిఖీలు, బోరు బావుల తవ్వకాలు, పనుల వేగాన్ని పెంచడానికి తీసుకున్న చర్యల పురోగతి గురించి ఆయన ఆరా తీశారు.

**ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వకూడదు :** ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద బోర్ల తవ్వకాల పనులు ఈ నెల చివరి నాటికి ఊపందుకొంటాయని కల్నల్ పరీక్షిత్ వివరించినట్లు తెలిసింది. పునరుద్ధరణ పనుల వేగాన్ని ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉద్ఘాటిస్తూ తాత్కాలిక చర్యలకు పాల్పడటం లేదా పనులను అసంపూర్ణంగా వదిలేయడం వంటివి చేయకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వద్దని, ఇబ్బందులకు ఎలాంటి తావు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావాలి :** గత ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్యపూరిత పనులు చేసి అనేక తప్పిదాలు చేయడం వల్లే ఈ బ్యారేజీలు నిరుపయోగంగా ఉండిపోయాయని రేవంత్ పేర్కొన్నారు. ఇటువంటి తప్పులు మళ్లీ జరగకుండా చూసుకోవాలని, బ్యారేజీలను చాలా పకడ్బందీగా పునరుద్ధరించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శులు శ్రీధర్, సందీప్‌కుమార్ సుల్తానియా, రామగుండం సీఈ శ్రీనివాస్ గుప్తా, మాణిక్ రాజ్, ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు.

**మేడిగడ్డకు వెళ్లి పరిశీలించనున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు :** ఇదిలా ఉండగా మేడిగడ్డ ఆనకట్ట మరమ్మతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు అక్కడకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనున్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కొందరు శనివారం రోజున మేడిగడ్డ ఆనకట్టను పరిశీలించనున్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్లనున్నారు. ఆనకట్ట మరమ్మతుల ప్రక్రియను పరిశీలించనున్నారు. దాంతో రెండు రోజుల ముందే అక్కడకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.

**పునరుద్ధరణ పనుల కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనులు వేగం పెంచడానికి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రూ.వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని అతి త్వరలో వినియోగంలోకి తీసుకొచ్చేలా కసరత్తు చేస్తోంది. దానికి తగ్గట్టుగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు ఇటీవల ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా ఉపయోగంలోకి తేవాలని మంత్రి తెలిపారు.
నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల డిజైన్, ఫౌండేషన్, ప్రణాళిక, అమలు అంశాల్లో ఎన్నో లోపాలను గుర్తించాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలన్న మంత్రి ఉత్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు.

## మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర : కేంద్రంపై రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 17:** ప్రభుత్వం ఇప్పుడు పెట్టేది అసలు మహిళా బిల్లే కాదని, 2023లోనే అది ఆమోదం పొందిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరమే లేదని చెప్పారు. మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాత మహిళా బిల్లును రద్దుచేసి కొత్త బిల్లు తీసుకురావాలని కేంద్రానికి సవాల్ విసిరారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మద్దతు ఇస్తుందని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఆ వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి.
కేవలం అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే ప్రధాని మోదీ ఈ రాజకీయ వ్యూహాన్ని పన్నారని ఆయన విమర్శించారు. బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాన్ని 'గెర్రీమాండరింగ్'గా రాహుల్ అభివర్ణించారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ ఈ కుట్రకు తెర తీసిందని, నియోజకవర్గాల పటాలను మార్చడం ద్వారా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించాలని మోదీ చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు.
మహిళా రిజర్వేషన్లే ఈ పార్లమెంటు సెషన్ అజెండా అయితే, తాము ఏమాత్రం సంకోచించకుండా ఈ క్షణంలోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదాన్ని పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు విషయంలో కేంద్ర సర్కారుకు సహకరించేందుకు మేం రెడీ. కానీ ఇప్పుడు కేంద్ర సర్కారు తేవాలని చూస్తున్నది మహిళా కోటా బిల్లులా కనిపించడం లేదని రాహుల్ విమర్శించారు. దానితో డీలిమిటేషన్‌కు లింకులు పెడుతున్నారని మండిపడ్డారు.
భారతదేశ జాతీయ ఆలోచనా విధానంలో మహిళలు ఒక చోదక శక్తి అని ఆయన అన్నారు. మనమంతా మహిళల జీవితాల ద్వారా ఎంతో ప్రభావితులం అయ్యామని, ఎన్నో విషయాలను నేర్చుకున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, జనాభా గణనలతో మహిళా కోటాకు ముడిపెట్టడం సరికాదన్నారు.
మహిళా కోటా అమలుకు డీలిమిటేషన్ తో అసలు సంబంధమే లేదని, దీన్ని వెంటనే అమల్లోకి తేవచ్చని రాహుల్ తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడం అనేది దేశ వ్యతిరేక చర్య కంటే తక్కువేం కాదన్నారు. కులగణన డేటాను విస్మరించడం ద్వారా ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను కేంద్రం దోచుకుంటోందని ('హిస్సా చోరీ') ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు**
ప్రధాని మోదీని ఇంద్రజాలికుడితో పోలుస్తూ, ఆయన మ్యాజిక్ ట్రిక్స్ ఇప్పుడు పని చేయడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంద్రజాలికుడు ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారు అని ఆయన విమర్శించారు. బాలాకోట్ స్ట్రైక్స్, నోట్ల రద్దు వంటివి గతంలో ప్రధాని చూపిన మ్యాజిక్ ట్రిక్స్ అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని మోదీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. దేశ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే మహిళా రిజర్వేషన్ల ముసుగులో నియోజకవర్గాల పెంపు చేపట్టి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోందన్నారు. నిజమైన శక్తి ఎప్పుడూ చీకటిలోనే దాగి ఉంటుంది, అది బయటకు కనిపించదని ఒక కథ రూపంలో ఇంద్రజాలికుడి ఉదాహరణను రాహుల్ వివరించారు.

**ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం సరికాదు**
ఇక రాహుల్ గాంధీ ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి పదాలు అసభ్యకరమైన పదజాలం కిందకు వస్తాయన్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని, సభలో గౌరవప్రదమైన భాషను వాడాలని హెచ్చరించారు. చర్చలోని అంశానికి లోబడి మాట్లాడాలని సూచించారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, సభ గందరగోళంగా మారింది.

**16 ఇప్పుడొక చిక్కుముడిలా మారింది**
పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమైన తేదీలోని 16 అనే అంకె ఇప్పుడొక చిక్కుముడిలా మారిందని రాహుల్ అన్నారు. ఈ తేదీ వెనుక ఒక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ తన ఫోన్‌ను చూసుకుంటూ 16వ తేదీ కోసం ఎదురుచూడండి, ఆ నంబర్ 16లోనే ఈ చిక్కుముడికి సమాధానం ఉందని వ్యాఖ్యానించారు.
ఏప్రిల్ 16న ప్రభుత్వం హడావుడిగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వెనుక ఒక రకమైన భయం కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల మ్యాప్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ 16వ తేదీని ఎంచుకున్నారని రాహుల్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగం శక్తి హీనంగా సాగిందని చెబుతూ, ఈ మొత్తం వ్యవహారమంతా "16" అనే అంకె చుట్టూ తిరుగుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

## బీసీ మహిళా రిజర్వేషన్ కోసం... పసిపాపతో ప్రొఫెసర్ తల్లి పోరాటం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** చట్టసభల్లో బీసీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా పాలుతాగే వయస్సు కల్గిన పసిపాపతో ఒక తల్లి చేస్తున్న పోరాటం సర్వత్రా చర్చనీయాంశం అయింది. దేశ రాజధానిలోని పార్లమెంటు కూతవేటు దూరంలో ఉండే జంతర్ మంతర్ లో వేలాది మహిళలతో కలిపి డాక్టర్ సల్లా సౌజన్య, బీసీ మహిళా రిజర్వేషన్ కోసం ఉధృత ఉద్యమం చేయడం అందరినీ ఆకట్టుకున్నది. చిన్నారితో కలిసి ఆమె ఉద్యమించడం... ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాగా, పలువురి సౌజన్య పోరాట తీరుకు ప్రశంసలు గుప్పించారు. పీజేటీఎస్ఏయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం సౌజన్య పని చేస్తున్నారు. గతంలో ఎన్ఎస్ యూఐ మాజీ నేషనల్ సెక్రటరీగా సైతం సేవలు అందించారు. ప్రముఖ విద్యావేత్తగా, సామాజిక కార్యకర్త, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన లేవనెత్తారు. ఈ నిరసనలో ఆమె తన రెండు నెలల పసికందుతో కలిసి పాల్గొనడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ప్రస్తుత మండుటెండల్లో ఒక తల్లి, ఒక విద్యావేత్త, ఒక నాయకురాలు – తన కుటుంబ బాధ్యతల మధ్యలో కూడా సమాజ న్యాయం కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడటం గమనార్హం. మహిళా రిజర్వేషన్ బిల్లును దేశవ్యాప్తంగా స్వాగతించినప్పటికీ, అందులో బీసీ, ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడం సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుంటే తాము చూస్తూ ఊరుకోమని చెప్పారు.

## 'ఏరోస్పేస్' వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ...



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17 :** భవిష్యత్తు 'ఏరోస్పేస్' రంగ అవసరాలకు అనుగుణంగా 'తెలంగాణ'ను దేశానికి ఒక వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆర్‌అండ్ డీ, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్ అండ్ కాంప్లియెన్స్... ఈ మూడింటిని అనుసంధానించగలిగే దేశాలు, రాష్ట్రాలే రాబోయే రోజుల్లో 'ఏరోస్పేస్' లో గ్లోబల్ లీడర్ గా ఎదుగుతాయన్నారు. ఆ దిశగా... ఈ రంగంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. శుక్రవారం 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలీలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'ఛేంజింగ్ సినారియో ఇన్ ఏరోస్పేస్ ; ఆర్ అండ్ డీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ సర్టిఫికేషన్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'ఏరోస్పేస్' అంటే కేవలం యంత్రాల తయారీ మాత్రమే కాదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది ఒక దేశ వ్యూహాత్మక శక్తికి, ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఈ రంగంలో ఒకప్పుడు... యూఎస్, రష్యా, ఐరోపా దేశాలదే ఆధిపత్యం చెలాయించేవని, ఇప్పుడు వాటికి ధీటుగా 'గ్లోబల్ సప్లై చైన్'లో మన దేశం కూడా 'కీ' రోల్ ప్లే చేస్తోందన్నారు.
యునెస్కో గణాంకాల ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో సైంటిస్టులు, ఇంజనీర్లు మన దేశంలోనే ఉన్నారన్నారు. కానీ... మెకిన్సే నివేదిక ప్రకారం.. ల్యాబ్‌ల్లో జరిగే పరిశోధనల్లో 30 శాతం కూడా కమర్షియల్ మాన్యుఫ్యాక్చరింగ్ కు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిశోధనల్ని ఉత్పత్తులుగా మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. డెలాయిట్ గ్లోబల్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ సర్వే ప్రకారం... నేడు 74 శాతం మంది ఏరోస్పేస్ సీఈఓలు కేవలం తక్కువ ఖర్చు కంటే పటిష్ఠమైన సప్లై-చైన్, తయారీ సామర్థ్యానికే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 42,000 కొత్త ఎయిర్ క్రాఫ్ట్ అవసరం ఉంటుందని బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలు అంచనా వేశాయన్నారు. ఈ డిమాండ్‌ను 'హైదరాబాద్' అందిపుచ్చుకునేలా ఇప్పటికే ఇక్కడున్న ప్రిసిషన్ ఇంజనీరింగ్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ నెట్‌వర్క్, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఇప్పటికీ మనం ఏరోస్పేస్ టెస్టింగ్, సర్టిఫికేషన్ కోసం విదేశాలపైనే ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఫలితంగా ఖర్చు పెరగడమే కాకుండా... ఉత్పత్తుల గ్రౌండింగ్ కు 18 నెలల నుంచి 24 నెలల వరకు అదనపు సమయం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి సర్టిఫికేషన్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేందుకు 'హైదరాబాద్' అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని... ఆ దిశగా కేంద్రం చొరవ చూపాల్సిన అవసరముందన్నారు.
డ్రోన్లు, రీయూజబుల్ రాకెట్లు, ఏఐ ఏవియానిక్స్, 3డీ ప్రింటింగ్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్ తదితర అంశాలు రాబోయే రోజుల్లో ఏరోస్పేస్ భవిష్యత్తును శాసిస్తాయన్నారు. అందుకు అనుగుణంగానే ఇప్పటి నుంచే 'తెలంగాణ'ను సిద్ధం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న 1,500కు పైగా ఎంఎస్ఎంఈలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ దిగ్గజ సంస్థలకు విడిభాగాలను సరఫరా చేస్తూ 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ ఆర్‌అండ్ డీ ఇన్స్టిట్యూషన్లు, గ్లోబల్ ఓఈఎంలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఆదిభట్ల ఏరోస్పేస్ ఎస్ఈజెడ్, ప్రత్యేక ఏరోస్పేస్ పార్కులు, రోడ్డు నెట్ వర్క్ తదితర మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్... ప్రపంచ ఏరో స్పేస్ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూసేలా చేశాయన్నారు. 'హైదరాబాద్' వేదికగా ఏరో స్పేస్ భవిష్యత్తును నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. అనంతరం ఏరోస్పేస్ రంగంలో విశేష కృషి చేసిన పలువురు శాస్త్రవేత్తలు, ప్రముఖులను ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యులు డా.వీకే సారస్వత్, డీజీ సీఎస్ఐఆర్ అండ్ డీఎస్ఐఆర్ సెక్రటరీ డీ.ఎన్ కళైసెల్వి, 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' ప్రతినిధులు డా.సతీష్ రెడ్డి, డా.సోమనాథ్, రాజబాబు, డా.శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విజయం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ రోజు ఒక కీలక ఘట్టంగా నిలిచిపోతుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తులు ఏకమైతే ఎలాంటి దురుద్దేశపు చట్టాలనైనా అడ్డుకోవచ్చని ఈ పరిణామం స్పష్టంచేసిందని పేర్కొన్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారి దూరదృష్టి నాయకత్వంలో విపక్షాలు ఒకటిగా నిలబడి దేశానికి ఒక జాతీయ విపత్తును తప్పించాయని కొనియాడారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త... హర్మూజ్‌ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

**ఇరాన్ వెలుతురు ఏప్రిల్ 17:** ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హర్మూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హర్మూజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యం లో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## దక్షిణాదికి అన్యాయం జరగదు.. రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణలో సాగుతున్న ప్రచారాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మీడియా ముఖంగా మాట్లాడిన ఆయన... ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ 'నార్త్ వర్సెస్ సౌత్' వివాదాన్ని సృష్టించేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సమన్యాయం చేస్తారని, జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీలో సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 నుంచి 59కి పెరిగే అవకాశం ఉందని ఆయన గణాంకాలను వివరించారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీ తన సీట్లు ఎక్కడ పోతాయో అన్న భయంతో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ ఫార్ములా అసలు ఆయనది కాదని, అది అసదుద్దీన్ ఓవైసీ వెనుక ఉండి చెప్పించిన ఫార్ములా అని ఆయన ఆరోపించారు. కేవలం హైదరాబాద్‌లో ఎక్కువ ఆదాయం వస్తుందని అక్కడ సీట్లు పెంచమంటారా? అని ప్రశ్నించిన ఆయన... డబ్బున్న చోట ఓటు విలువ ఎక్కువగా ఉండాలని కోరుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని నిలదీశారు. మహిళలను అణగదొక్కే రాజకీయాలకు ఎంఐఎం కేంద్ర బిందువుగా మారిందని, విపక్షాలన్నీ కలిసి మహిళా నాయకత్వాన్ని అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

## బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయండి.

- స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టండి
- సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** బీసీ విదేశీ విద్యానిధి కి సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని , స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.బీసీ సంక్షేమ శాఖ లో పెండింగ్ అంశాలపై శుక్రవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేశారు. బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం. హాస్టల్‌లు, గురుకుల పాఠశాల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు ,యూనిఫామ్ ,షూస్ చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయం.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశాలు.. కాటమయ్య రక్షణ కవచాలు శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలి.. సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు ,ఎండీ మల్లయ్య బట్టు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి...

**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 17:** యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో సీఎం, రాష్ట్ర మంత్రి శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణలో పండే యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించిమొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.

- 2014-15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.
- పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని (FRK) పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అనలేదా?

- సోనియా చేసిన నీచపనులవల్లే తెలంగాణలో వెయ్యి మంది బలిదానమయ్యారని చెప్పలేదా?
- తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చింది రేవంత్ రెడ్డి కాదా?
- తెలంగాణ ఉద్యమకారులకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ఆనాడు తుపాకీ పట్టుకువెళ్లలేదా?
- అలాంటి సీఎం కేబినెట్ లో మీరు మంత్రులుగా ఎందుకు ఉన్నారు?
- 2009లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించి యూటర్న్ తీసుకుంది కాంగ్రెస్ కాదా?
- తెలంగాణ ఉద్యమకారులను దేశభక్తులుగా పోల్చుతూ తేజస్వీ దేశ విభజన అంశాన్ని ప్రస్తావిస్తే వివాదం చేస్తారా?
- దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల తప్పిదాలవల్లే లక్షల మంది చనిపోయింది నిజం కాదా?
- 2009లో తెలంగాణ ప్రకటించి కాంగ్రెస్ యూ టర్న్ తీసుకోవడంవల్లే 1400 మంది యువకులు బలిదానమైంది నిజం కాదా?
- మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంపై బీజేపీకి క్రెడిట్ వస్తుందనే అక్కసుతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు
- నిన్న రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఫోన్లో మాట్లాడుకునే ఈ కుట్రలకు తెరదీశారు
- తెలంగాణ ప్రజలెవరూ మోసపోవద్దని కోరుతున్నా
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మొదటి నుండి చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ బీజేపీయే
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్...

**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 17:** తెలంగాణ ఉద్యమకారులను దేశభక్తులతో పోలుస్తూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజన అంశాన్ని ప్రస్తావిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వివాదం చేయడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అంటూ తూలనాడిన విషయాన్ని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. సోనియాగాంధీ చేసిన నీచమైన పనులవల్లే ఆనాడు వెయ్యిమందికిపైగా తెలంగాణ యువకులు చనిపోయారని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. "అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే... ఆ కేబినెట్ లో మీరెలా మంత్రులుగా ఉన్నారు?"అని నిలదీశారు. ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై దేశమంతా ఎదురు చూస్తోందని, బీజేపీకి ఎక్కడ క్రెడిట్ వస్తుందనే భయంతోనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి కుట్రలకు తెరదీశారని విమర్శించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.....

బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య మొన్న పార్లమెంట్ లో మాట్లాడుతూ రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలవల్లే వందలాది మంది తెలంగాణ యువకులు బలిదానం చేశారని చెబుతూ దేశ విభజన అంశాన్ని ప్రస్తావించారే తప్ప ఆయన తెలంగాణను అవమానించలేదు. ఎందుకంటే దేశ విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలవల్లే లక్షల మంది చనిపోయిన మాట నిజం కాదా? కాంగ్రెస్ తప్పిదాలవల్లే 1400 మంది యువకులు బలిదానమైంది ముమ్మాటికీ వాస్తవం. నేనడుగుతున్నా.... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి... సీమాంధ్ర నేతల ఒత్తిడితో కాంగ్రెస్ పార్టీ యూ టర్న్ తీసుకున్నది నిజం కాదా? ప్రణబ్ ముఖర్జీ కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు కాలయాపన చేసింది నిజం కాదా? తెలంగాణపై పిల్లిమొగ్గలు వేస్తూ... తెలంగాణ ఉద్యమాన్ని అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలవల్లే 1400 మంది యువకులు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసింది నిజం కాదా? కాంగ్రెస్ తప్పిదాలను ఎండగడితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారు? రాష్ట్రంలో కొందరు మంత్రులు నిన్న ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. వాళ్లను నేనడుగుతున్నా... అసలు మీరు ఎవరి కేబినెట్ లో ఉన్నారు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ లోనే కదా?.... ఆ రేవంత్ రెడ్డే సోనియాగాంధీని బలిదేవత అనలేదా? సోనియాగాంధీ చేసిన నీచమైన పనులవల్లే తెలంగాణలో వందల మంది చనిపోయారని అనలేదా? రేవంత్ ఆనాడు ఏమని అన్నారో... ఇదిగో వీడియో (వీడియో క్లిప్పింగ్‌ను చూపిస్తూ... మరి నిన్న గౌరవ ఎంపీ తేజస్వీని పట్టుకుని మీరంతా వెధవ, మూర్ఖుడు, లంగా, దొంగ, ద్రోహి అంటూ మాట్లాడారు కదా? ఎంపీ పదవికి రాజీనామా చేయాలని అన్నారు కదా? మరి ఇప్పుడు మీ ముఖ్యమంత్రిని ఏమంటారు? కాంగ్రెస్ నాయకులు ఏమని సమాధానం చెబుతారు? సోనియాను నీచురాలని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన రేవంత్ రెడ్డి కేబినెట్ లో మీరు మంత్రులుగా ఎలా ఉన్నారు? అసలు మీ నిజాయితీ ఏమిటి? తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాయకుడి కేబినెట్ లో మీరు పనిచేస్తున్నారు. ఆనాడు తెలంగాణ రణభేరి నిర్వహిస్తుంటే అందుకు వ్యతిరేకంగా తుపాకీ పట్టుకుని నిలబడ్డ నాయకుడు రేవంత్ రెడ్డి.

ఇదిగో వీడియో (వీడియో క్లిప్పింగ్ ను చూపిస్తూ...). మీరా బీజేపీ గురించి మాట్లాడేది? తెలంగాణ ఉద్యమకారులను దేశభక్తులుగా చెబుతూ... కాంగ్రెస్ వ్యవహరించిన తీరువల్లే వారు చనిపోయారని తేజస్వీ చెబితే దానిని కూడా వక్రీకరిస్తారా? రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక కాంగ్రెస్ పార్టీ, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అవినీతి బయటకు రాకుండా బీఆర్ఎస్ నేతలు రోజుకో అంశాన్ని వివాదం చేస్తున్నారు. నిన్న రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఫోన్లో మాట్లాడుకుని మహిళా బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని మాట్లాడుకుని ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న కుట్రల్లో భాగమే ఇదంతా.

భారతదేశ చరిత్రలో గుర్తుండిపోయే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమోదం పొందబోతున్న ఈ అద్భుత ఘడియలను దేశ ప్రజలంతా ఆస్వాదిస్తుంటే చూస్తూ ఓర్వలేకపోతున్నారు. మళ్లీ చెబుతున్నా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. నువ్వు కొట్టినట్లు చేయ్. నేను ఏడ్చినట్లు చేస్తానని ఒకరికొకరు డ్రామాలాడుతున్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులు ఎటు పోయారు? వాళ్ల బతుకులు ఎందుకు మారలేదు? కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలే లాభపడ్డారు. కేసీఆర్, రేవంత్ కుటుంబమే లాభపడ్డది నిజం కాదా? తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమిటి? కేసీఆర్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లు అప్పు చేస్తే రేవంత్ ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ ప్రజల చేతికి చిప్ప ఇచ్చింది నిజం కాదా? తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.

అట్లాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మొదటి నుండి చిత్తశుద్ధితో పనిచేసిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీయే కదా? చిన్న రాష్ట్రాలకు వ్యతిరేకమని కాంగ్రెస్ బాహాటంగా ప్రకటించిన సమయంలోనే 'కాకినాడ తీర్మానం పేరుతో ఒక ఓటు రెండు రాష్ట్రాలని తీర్మానం చేసింది బీజేపీ నిజం కాదా? తెలంగాణ కోసం బీజేపీ పోరు యాత్ర చేయలేదా? తెలంగాణ కోసం ఇగోలు, ఇజాలు, పార్టీని పక్కనపెట్టి జేఏసీలో చేరింది నిజం కాదా? ఢిల్లీ పోయి ప్రాణాలకు తెగించి మేం కొట్లాడింది నిజం కాదా? 2004 నుండి 2013 దాకా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఆనాడు కాంగ్రెస్ పార్టీ డబుల్ రోల్ ప్లే చేసింది నిజం కాదా? తెలంగాణకు అనుకూలమని ఒకవైపు మాట్లాడుతూ... మరోవైపు కాంగ్రెస్ ఎంపీలతో గొడవలు చేయించిన మాట వాస్తవం కాదా? కాంగ్రెస్ డ్రామాలతో వందల మంది బిడ్డలు బలిదానం చేసుకుంటుంటే చూసి తట్టుకోలేక తెలంగాణ చిన్నమ్మ సుష్మాస్వరాజ్ "ఇంకెవరూ బలిదానం చేసుకోవడానికి వీల్లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బాధ్యత బీజేపీ తీసుకుంటుంది. పార్లమెంట్ లో వెంటనే బిల్లు పెట్టండి. ఆమోదింపజేసి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మేం తీసుకుంటున్నాం"అని ప్రకటించిన మాట వాస్తవం కాదా? ఆనాడు నిండు పార్లమెంట్ లో కాంగ్రెస్ సీమాంధ్ర ఎంపీలు తెలంగాణను వ్యతిరేకిస్తూ... బిల్లు కాపీలను చింపి పారేసి పెప్పర్ స్ప్రే చల్లి సభలో నానా హంగామా చేసి సభను వాయిదా వేయించాలని చూస్తే....

ఆ కుట్రలను అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదింపజేసింది బీజేపీ కాదా?...మీరా బీజేపీ చిత్తశుద్ధి గురించి మాట్లాడేది? ఒక్క చుక్క రక్తపు బొట్టు చిందించకుండా, ఒక్క ప్రాణం పోకుండా వాజ్ పేయి గారి ప్రభుత్వం ఇరు రాష్ట్రాలను ఒప్పించి మెప్పించి చత్తీష్ ఘడ్, జారఖుండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది నిజం కాదా? వాస్తవాలను చెబుతే మీకెందుకు అంత అక్కసు?

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం...

- చట్ట విరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లు తెచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుంది .
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం...

చట్ట విరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లు తెచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుంది. బీజేపీ ప్రభుత్వం డి లిమిటేషన్ ను అమలు చేసేందుకు ఉత్తర భారతానికి ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ది పొందడానికి చేసిన రాజకీయ ఎత్తుగడ దెబ్బతిన్నది..

బిల్లు వీగిపోవడం తో బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డ పడింది.

మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2023 లో తెచ్చిన చట్టానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది.

ఈ చట్ట సవరణ పేరుతో 2029 లోనే మహిళ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెబుతూ దొంగ చాటుగా డీ లిమిటేషన్ అమలు చేసుకునేందుకు బీజేపీ చేసిన కుట్రలు వీగిపోయాయి.. దేశ వ్యాప్తంగా కుల ఘనన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలని కాంగ్రెస్ చేసిన డిమాండ్ నెగ్గింది..

ఇది ప్రజాస్వామ్య విజయం.. మహిళ రిజర్వేషన్లు ఇంతకుముందు కాంగ్రెస్ చట్ట రూపం చేసింది.. బీజేపీ మహిళ వ్యతిరేకి కాబట్టి 2023 లో మహిళ బిల్లు ఆమోదం పొందిన అమలు చేయలేదు.

దేశానికి తొలి మహిళ ప్రధాని మంత్రి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది.

గతంలోనే ఆమోదం పొందిన మహిళా బిల్లును మళ్లీ తెచ్చిన డి లిమిటేషన్ బిల్లు తో మహిళలకు బీజేపీ అన్యాయం చేసింది.

ఎవరితో సంప్రదించకుండా డి లిమిటేషన్ బిల్లు తెచ్చి బీజేపీ మూల్యం చెల్లించుకుంది. మహిళా బిల్లు కు కట్టుబడిన కాంగ్రెస్ దాని అమలు కోసం బీజేపీ పై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమిస్తూంది

## మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..

చేసింది.. సంపన్నులే కాదు సామాన్య మహిళలు కూడా రాజకీయాల్లో రావాలని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యం.. అందుకే సబ్ కోటా ఓబీసీ నిర్ణయం చేసింది.. మా డిమాండ్స్ ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు..ఏకపక్షంగా మొండిగా వ్యవహరించింది.

అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయింది. మీకు చిత్తశుద్ధి ఉంటే బిల్లు ఆమోదింపజేసేవాళ్లే.. కావాలని దీనిని సంక్లిష్టమైనది గా క్రియేట్ చేశారు.. ఆ ఫలితమే ఈ బిల్లు లోకసభ లో వేగిపోవడం. అత్యంత కీలకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్ తో లింక్ పెట్టీ నాలుగు రోజుల్లోనే ముగించేయాలని చూసింది.

బీజేపీ లో తొందరపాటు కనిపించింది తప్ప మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని తపన కనిపించలేదు అందుకే లోకసభ వేదికగా మోదీ ప్రభుత్వం పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.

సామాన్యుల స్వరమే కాంగ్రెస్ పార్టీ..

లోకసభ లో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన గట్టిగా ఫైట్ చేసింది. తెలంగాణ లో జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం జరగాలని కుల గణన సర్వే నిర్వహించాం.. దీనిని ఆదర్శంగా తీసుకొని వీలైనంత త్వరగా జనాభా లెక్కల్లో కుల గణన చేసి మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలి. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ లకు కట్టుబడి ఉంది..

మహిళలకు ప్రాతినిధ్యం వహించేది కాంగ్రెస్ పార్టీ నే పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికల రాజకీయ లబ్ది కోసమే బీజేపీ ఈ బిల్లులు తెరమీదకు తెచ్చింది తప్ప వారికి మహిళా రిజర్వేషన్ల పై చిత్తశుద్ధి లేదు.

## 'మహిళల రిజర్వేషన్'కు వాళ్లు వ్యతిరేకం: అమిత్ షా


**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 17:** మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఇండి కూటమి వ్యతిరేకమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడారు. "మహిళలకు మేలు చేసే బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? మహిళా సాధికారత దిశగా చేసే పనులకు ఎందుకు మద్దతివ్వడం లేదు.వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేలా ముందుకెళ్తున్నాం. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్ర వ్యత్యాసం ఉంది. ఒకచోట 39 లక్షల ఓటర్లు ఉంటే మరో చోట 60 వేల ఓటర్లు ఉన్నారు" అని అన్నారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రో. కంచ అయిలయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** సామాజిక, రాజకీయ, ఆర్థిక కుల ఘనన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటి సరిగా సర్వే నిర్వహించిన సందర్భంగా ప్రభుత్వం నియమించిన ఎక్సపర్ట్ కమిటీ చైర్మన్ మాజీ సుప్రీం కోర్ట్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని, వైస్ చైర్మన్ ప్రో. కంచ అయిలయ్యా గారిని ఈ రోజు వారీ నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్థిక సామాజిక, రాజకీయ అసమానతలను తొలగించేందుకు కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని తెలిపిన కాంగ్రెస్ నాయకులు..

పారదర్శకంగా, శాస్త్రీయంగా, పకడ్బందీగా నివేదిక తయారు చేసారని ఈ సందర్భంగా వారు అన్నారు. వారిని ఘనంగా సన్మానించారు.



## ఆబ్కారీ భవన్‌లో పి.ఆర్.సి కోసం ఉద్యోగుల నిరసన

### పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** తెలంగాణ ఉద్యోగ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రంలోని అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లలకు ప్రభుత్వం పై నిరసన కార్యక్రమం చేపట్టారు. వెంటనే పీఆర్సీతోపాటు ఇతర సమస్య లను పరిష్కారించాలని కోరుతూ శుక్రవారం ఆబ్కారీ భవన్‌లో పని చేసే ఉద్యోగులు, ఎక్సైజ్ యూనియన్లు కలిసి భోజన సమయంలో ఆందోళన చేపట్టారు. ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శించారు.

★ 51% ఫిట్ మెంట్ తో వెంటనే పి.ఆర్.సి ని ప్రకటించాలి
★ ఉద్యోగులకు 13 వేల కోట్ల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి
★ ఉద్యోగుల ఆరోగ్య పథకం (జనూ) వెంటనే అమలుచేయాలి.
★ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేస్తూ భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి టి. లక్ష్మణ్ గౌడ్, ఎంఆర్‌పీ చంద్రశేఖర్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం అధ్యక్షుడు కార్యదర్శి సూర కృష్ణ, చిరంజీవి, మధుబాబు, మినిస్టరీల్ అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్, అనిల్ కుమార్, తిరుపతి, మహేందర్ రావు పటేల్‌తోపాటు ఆబ్కారీ భవన్‌లోని వేలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు.




టీజీఈజేఏసీ కేంద్ర సంఘ నాయకులు ఇచ్చిన కార్యాచరణ లో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆబ్కారీ ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు.

## సంపాదకీయం..

# ధర్మం అంటే ఏమిటి?

# గుడిలో ఉందా... గుండెలో ఉందా?

**మానవ జీవితం ఒక నిరంతర ప్రయాణం. ఈ ప్రయాణంలో మనకు అడుగడుగునా ఎదురయ్యే ప్రశ్న,నేను చేస్తున్నది సరైనదేనా? ఈ సరైనది అనే భావనే ధర్మం. అయితే, ఈ ధర్మాన్ని నిర్ణయించేది ఎవరు? మన గుండె లోతుల్లోంచి వినిపించే మనసాక్షి స్వరమా? లేక యుగయుగాలుగా మనకు దిశానిర్దేశం చేస్తున్న శాస్త్ర గ్రంథాలా? ఈ మీమాంస నేటిది కాదు, ఇది సనాతనమైనది మరియు నిత్యనూతనమైనది. మనసాక్షిని ఆంగ్లంలో 'Conscience' అంటారు. ఇది ఒక వ్యక్తి యొక్క నైతిక దిక్సూచి.**



శాస్త్రాలు ఏవైనా చెప్పనివ్వండి, ఏదైనా ఒక పని చేసేటప్పుడు మన మనసు వద్దు, ఇది తప్పు అని హెచ్చరిస్తే, అది మనసాక్షి ఇచ్చే సంకేతం. శాస్త్రం ఒక సాధారణ నియమాన్ని చెబితే, మనసాక్షి ఆ క్షణాన ఉన్న క్లిష్టతను అర్థం చేసుకుంటుంది. ఉదాహరణకు, సత్యం పలకడం పరమ ధర్మం అని శాస్త్రం చెబుతుంది. కానీ, ఒక క్రూర మృగం నుండి ఒక సాధు జంతువును కాపాడటానికి అబద్ధం చెప్పాల్సి వస్తే, అక్కడ మనసాక్షి ప్రాణ రక్షణే గొప్ప ధర్మమని బోధిస్తుంది.మనసాక్షి అనేది ఎవరికీ భయపడదు. అది రాజుకైనా, పేదవాడికైనా ఒకేలా పనిచేస్తుంది. భగవద్గీతలో కృష్ణుడు చెప్పినట్లు, ఆత్మ సాక్షిగా జీవించడం అంటే మన నిజాయితీకి మనం కట్టుబడి ఉండటమే. మహాత్మా గాంధీ తన ఆత్మకథలో 'Inner Voice' గురించి పదే పదే ప్రస్తావించారు. లోకం ఏమనుకున్నా, తన అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించడమే ఆయన సత్యాగ్రహం వెనుక ఉన్న అసలు రహస్యం.

మరోవైపు శాస్త్రం అంటే కేవలం కొన్ని పుస్తకాలు కావు. అవి వేల సంవత్సరాల అనుభవాల సారం. ఋషులు, మునులు సమాజ శ్రేయస్సు కోరి నిర్దేశించిన నియమావళి ఇది.మనిషి మనసు చంచలమైనది. ఒక్కోసారి స్వార్థం, కోపం లేదా మోహం మన మనసాక్షిని కప్పేయవచ్చు. అటువంటి సమయంలో మనల్ని గాడిలో పెట్టేందుకు శాస్త్రం ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లాగా పనిచేస్తుంది.

అందరూ కేవలం తమ మనసాక్షిదే ధర్మం అంటే సమాజంలో గందరగోళం ఏర్పడవచ్చు. శాస్త్రం ఒక ఉమ్మడి బాధ్యతను, క్రమశిక్షణను అలవరుస్తుంది. "అహింసా పరమో ధర్మః" వంటి సూత్రాలు శాస్త్రం ద్వారానే మన రక్తంలో నిలిచాయి. నేటి ఆధునిక కాలంలో, ముఖ్యంగా 2026 వంటి కాల ఘట్టంలో మనం ఉన్నప్పుడు, శాస్త్రానికి మరియు మనసాక్షికి మధ్య ఘర్షణ పెరగడం సహజం. పాత కాలపు కొన్ని సామాజిక కట్టుబాట్లు నేటి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా అనిపించవచ్చు.పూర్వపు కొన్ని స్మృతులలో స్త్రీలకు లేదా కొన్ని వర్గాలకు కొన్ని విషయాల్లో పరిమితులు ఉండవచ్చు.

కానీ నేటి మన మనసాక్షి అందరూ సమానమే అని గొంతెత్తి చాటుతోంది. ఇక్కడ శాస్త్రం యొక్క అక్షరార్థం కంటే, దాని వెనుక ఉన్న లోక కల్యాణ ఉద్దేశాన్ని గ్రహించి, మనసాక్షిని అనుసరించడమే ఉత్తమం. కృత్రిమ మేధస్సు (AI) లేదా జన్యు మార్పిడి వంటి అంశాలపై పురాతన శాస్త్రాల్లో నేరుగా సమాధానాలు ఉండకపోవచ్చు. ఇక్కడ మన విచక్షణ జ్ఞానమే (Discernment) మనకు శాస్త్రం అవుతుంది. నిజానికి మనసాక్షిని, శాస్త్రాన్ని విడదీసి చూడలేం. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు.

శాస్త్రం అనేది నక్షత్రం వంటిది, అది మనకు దిశను చూపిస్తుంది. మనసాక్షి అనేది చేతిలో ఉన్న దీపం వంటిది, అది మన అడుగు ఎక్కడ పడాలో చూపిస్తుంది. మనం శాస్త్రాన్ని చదవాలి, ఎందుకంటే అది మన విజ్ఞానాన్ని పెంచుతుంది. అదే సమయంలో మన మనసాక్షిని నిరంతరం శుద్ధి చేసుకోవాలి. ఎందుకంటే మాలిన్యం పట్టిన అద్దం సరైన ప్రతిబింబాన్ని చూపనట్లే, స్వార్థంతో నిండిన మనసు సరైన ధర్మాన్ని గుర్తించలేదు.ధర్మ సంకటంలో ఉన్నప్పుడు ఈ సోపానాలను అనుసరించవచ్చు. శాస్త్రం ఈ విషయంలో ఏమి చెబుతోంది? దాని వెనుక ఉన్న అసలు ఉద్దేశం (Logic) ఏమిటి? నా మనసు ఏమని చెబుతోంది? నేను తీసుకునే నిర్ణయంలో నా స్వార్థం ఏమైనా ఉందా? ఈ నిర్ణయం వల్ల సమాజానికి లేదా ఇతరులకు మేలు జరుగుతుందా? ఇదే పరిస్థితిలో ఒక గొప్ప వ్యక్తి ఉంటే ఏ నిర్ణయం తీసుకునేవారు? ధర్మం అనేది ఒక రాయి లాంటిది కాదు, అది ప్రవహించే నది లాంటిది.

కాలక్రమేణా దాని బాహ్య రూపం మారవచ్చు, కానీ దాని స్వభావం (నీరు) మారదు. శాస్త్రం మనకు పునాదిని ఇస్తే, మనసాక్షి ఆ పునాది మీద అందమైన జీవితాన్ని నిర్మిస్తుంది. అందుకే, శాస్త్రాన్ని గౌరవిస్తూనే, మన అంతరాత్మను జాగృతం చేసుకుందాం. లోకహితం కోరే మనసాక్షి స్వరమే నిజమైన దైవవాణి. అప్పుడు మాత్రమే "ధర్మో రక్షతి రక్షితః" అనే వాక్యం మన జీవితాల్లో సార్థకమవుతుంది. ధర్మబద్ధమైన జీవితం కేవలం నియమాలతో సాధ్యం కాదు, అది హృదయపూర్వకమైన ఆచరణతోనే సాధ్యం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మహిళలను మరోసారి వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్

అనేక దశాబ్దాలుగా మహిళామూర్తులు చట్టసభల్లో తమకు తగు ప్రాతినిధ్యం కావాలని పోరాడుతుంటే కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా సైంధవుడులా అడ్డం పడుతూనే ఉంది మరోసారి పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తీసుకొచ్చిన బిల్లుకి వ్యతిరేకంగా ఓటు వేసి తన నిజస్వరూపాన్ని చూపించింది. 2029 సంవత్సరంలోనే మహిళలకి 33% రిజర్వేషన్లు పార్లమెంట్లను శాసనసభలోను కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుకి కాంగ్రెస్ పార్టీ కుంటి సాకులు చెబుతూ తమ మహిళా వ్యతిరేక యజెండాని మరోసారి అమలు చేయటం బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమి ఓటు వేయడం సిగ్గుచేటు. దీని కారణంగా మహిళలకి 2029 సంవత్సరంలో చట్టసభలో 33% రిజర్వేషన్లు అమలు కావు, ఈ పాపం కాంగ్రెస్ పార్టీ వారి కూటమి సభ్యుల పార్టీలది.

గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ కూటమి ఈ రకంగానే మహిళల్ని మోసం చేస్తూ రిజర్వేషన్లు కల్పించకుండా అనేక రకాల కుంటి సాకులు చెబుతూనే ఉంది నేడు సభలో చెప్పిన కుంటి సాకు దక్షిణ భారత రాష్ట్రాలకి నష్టం జరుగుతుంది అని తప్పుడు ప్రచారం చేశారు. దానికి హోం మంత్రి అమిత్ షా గారు కావాలంటే ఆ బిల్లులో 50 శాతం రాష్ట్రాలకి సీట్లు పెంచుతాము అని జత చేసి బిల్లుని సవరించి తీసుకువస్తాము అప్పుడన్నా మీరు మద్దతు ఇస్తారా అంటే కాంగ్రెస్ మరో మెల్క్ పెడుతూ 2026 జన గణన ఆధారంగా చేయాలని దాటవేశారు. 2026 జనగణన ఆధారంగా చేస్తే 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకి 33% రిజర్వేషన్ రాదు ఎందుకంటే ఆ ప్రక్రియ ఆలస్యం అవుతుంది అందుకే ఈ రాజ్యాంగ సవరణ ప్రధాని మోడీ గారు తీసుకొచ్చారు.

దీనిబట్టి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడింది, మహిళలకి రిజర్వేషన్లు చట్టసభలో ఇవ్వటానికి వాళ్లకి వాళ్ల కోటమీ పార్టీలకి ససేమిరా ఇష్టం లేదు. ఇది ఆయా పార్టీల మహిళ వ్యతిరేక రాజకీయాలకి పరాకాష్ట. ఇంత దారుణంగా దేశంలోని 70 కోట్ల మహిళలకి వెన్నుపోటు పొడిచిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకుంటుందేమో.

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న బిజెపి ఆలోచన ఇప్పటిది కాదు 1994 లోనే పార్టీలో తీర్మానం చేశారు. అప్పటినుండి పార్టీ అనేకమార్లు వివిధ వేదికలు పార్టీ యొక్క విధానాన్ని స్పష్టం చేసింది.


బిజెపి సారథ్యంలో ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా మహిళలకి రిజర్వేషన్ కల్పించడానికి బిల్లులు తీసుకురావడం దాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం పరిపాటగా మారిపోవటం బాధాకరం. మహిళా వ్యతిరేకంగా నిలిచిపోయిన కాంగ్రెస్ పార్టీ వారి కూటమి పార్టీలని దేశ ప్రజలు ఏనాటికి క్షమించరు.



పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి
రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్

# ఎండల్లో తాగునీటి వసతి కూడా కల్పించరా?

- పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- రాంపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ తీరుపై హైకోర్టు సీరియస్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు రాజ్యాంగబద్ధంగా అందజేయాల్సిన తాగునీటి వసతి కూడా కల్పించరా? అంటూ పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లాలోని రాంపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ తీరుపై హైకోర్టు సీరియస్ అయింది. గ్రామస్థులకు తాగునీరు అవసరాల కోసం గ్రామం గత 20 సంవత్సరాల నుంచి బోర్ వాటర్ పై ఆధారపడి ఉందని, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా ఇస్తున్నా... కానీ, వాటిని శుభ్రపరిచి ఎన్ని రోజులు అయిందో కూడా తెలియదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులకు పూర్తిగా కలుషితమైన నీటి సరఫరా చేస్తున్నారని, బోరు వాటర్ ఇవ్వకుండా దానికి తాళం వేసుకొని గ్రామంలో ప్రతి ఒక్కరూ డబ్బులు కడితేనే మంచి నీళ్ళు ఇస్తామని సెక్రటరీ దురుసు సమాధానం చెప్పడం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. అందరూ కట్టకపోతే, ఈ నీళ్ళే తాగండి అంటూ గ్రామ పంచాయతీ సెక్రటరీ అహంకారపూరితంగా సమాధానం చెబుతున్నారని గ్రామస్థులు విస్తు పోతున్నారు.

మంచి నీరు ఎందుకు ఇస్తలేరని అడిగితే కొంతమంది మాత్రమే డబ్బులు కట్టారని పంచాయతీ సెక్రటరీ, కారొబార్ నిర్లక్ష్యపూరిత సమాధానం చెప్పడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, మరికొంతమంది డబ్బులు కట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా, పంచాయతీ కార్యదర్శి తీసుకోవడం లేదని, కారొబార్ తో తీసుకుంటూ రశీదు ఇస్తున్నారని అన్నారు. అయితే, హైకోర్టు ఈ అంశంపై పిటిషన్ వేయగా, పిటిషనర్ తరఫున న్యాయవాది బొంకూరి ప్రవీణ్ హాజరయ్యారు. కోర్టును తప్పుదోవ పట్టించడానికి పంచాయతీ సెక్రటరీ కరెంటు కనెక్షన్ డిస్కనెక్టు చేయడంతో అంతరాయం ఏర్పడిందని చెప్పారు. అయితే, కరెంటు కనెక్షన్ ఉందని అయితే వాటిని సరైన విధంగా మెయింటెన్ చేయడం న్యాయవాది బదులు సమాధానం చెప్పారు. ఇక కట్టిన బిల్లులపై పంచాయతీ సెక్రటరీ సంతకం చేయకుండా కారొబార్ తో సంతకం చేయిస్తుందని న్యాయ స్థానం దృష్టికి తీసుకెళ్ళారు. దీనికి తోడు స్థానికంగా గ్రామ సర్పంచ్ కరీంనగర్ లో స్థిరపడ్డారని చెప్పారు. గ్రామ సెక్రటరీలు అందుబాటులో ఉండటం లేకుండా కరీంనగర్ నుంచి వస్తున్నట్టు చెప్పారు. గ్రామానికి తామే రాజు తామే మంత్రి అన్నట్టు సర్పంచ్ పంచాయతీ సెక్రటరీ వ్యవహరించడం సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయని వివరించారు. ఇక గ్రామ అకౌంటులో 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ నిధులు, వివిధ పన్నుల ద్వారా సేకరించిన డబ్బులు ఉండగా ఉద్దేశ్య పూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తు గ్రామస్తులను తాగునీటి విషయంలో తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్నారన్నారు. వారి వైఖరితో విసిగి వేసారిపోవడంతో గౌరవ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. తమకు మంచి నీటిని ఇవ్వాలని గ్రామస్థులు హైకోర్టుకు నివేదించగా, హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. జస్టిస్ ఈవీ వేణు గోపాల్ ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# 29 నెలలు గడిచినా ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి కొనసాగుతున్న "చిన్న చూపు"













## - ఇక ఉపేక్ష లేదు, పోరాటమే మా మార్గం!

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు ఏప్రిల్ 17:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, అంతాయిపల్లి వద్ద ప్రభుత్వ ఉద్యోగులు నల్ల రిబ్బన్లతో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో మహా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇదే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కూడా వివిధ కార్యాలయాల్లో ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్, తెలంగాణ నాన్ గెజెటెడ్ అధికారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బి. రవి ప్రకాష్ మరియు మేడ్చల్ జిల్లా గెజెటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ వినోద్ ఆధ్వర్యం వహించారు. ప్రభుత్వం ఏర్పడి 29 నెలలు గడిచినా, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఎలాంటి చొరవ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రభుత్వం నిరంతరం "చిన్న చూపు" చూపుతూ హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.

ఈ పరిస్థితుల కారణంగా ఉద్యోగుల్లో ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. మే నెల నుంచి ఇకపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను వెల్లడిస్తూ, 52 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని, హెల్త్ స్కీమ్‌ను వెంటనే ప్రారంభించాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, అలాగే పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా లా ఆఫీసర్ శ్రీమతి చంద్రవతి గారికి ఉద్యోగుల సమస్యలపై విన్నప పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో మరింత ఉగ్రరూపం దాల్చే కార్యాచరణ చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించనున్నట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తుద హెచ్చరిక జారీ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రమేశ్వర్ గౌడ్ (అడిషనల్ సెక్రటరీ జనరల్), బి. వెంకటేశ్వర్లు (జాయింట్ సెక్రటరీ), సహదేవ్ గౌడ్ (సెంట్రల్ ట్రెజరర్, తెలంగాణ గెజెటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్), జైసింహ రెడ్డి (జాయింట్ సెక్రటరీ), ధనయ్య, రాజు, ఆనంద్ రెడ్డి, విట్టల్, మధన్ రెడ్డి (సెక్రటరీలు), సుధాకర్ (కన్వీనర్), రామకృష్ణ రెడ్డి (కో-కన్వీనర్), బి. భరత్ కుమార్ (టి.ఎన్.జి.ఓస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రటరీ), శేష సాయి గిరికాంత్ (టి.ఎన్.జి.ఓస్ జిల్లా ట్రెజరర్), జేమ్స్ దాస్ (వైస్ ప్రెసిడెంట్), అశ్విని, సుధీర్ కుమార్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ), శ్రీనివాస్ (మేడ్చల్ యూనిట్ ప్రెసిడెంట్), ఎస్.డి. నజీమా (కుత్బుల్లాపూర్ యూనిట్ ప్రెసిడెంట్), సత్య జ్యోతి (సెక్రటరీ), అరుణ (మల్కాజ్గిరి యూనిట్ టి.ఎన్.జి.ఓస్ ప్రెసిడెంట్), రవి యాదవ్ (షామీర్‌పేట్ యూనిట్ ప్రెసిడెంట్), శాలి పహివాన్ (షామీర్‌పేట్ యూనిట్ సెక్రటరీ), కార్తిక్ (కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్), అక్షయ్ కుమార్ (కలెక్టరేట్ యూనిట్ సెక్రటరీ), బి. రవి ప్రకాష్ గౌడ్ (ఆనిమల్ హస్బండ్రీ ఫోరం జిల్లా ప్రెసిడెంట్), యాదగిరి (సర్వే ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ ప్రెసిడెంట్), వినయ్ (సర్వే ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ ఫోరం సెక్రటరీ) వెంకట్ రెడ్డి చంద్రకుమార్ ఉమాకాంత్ కిషోర్ కిరణ్ హర్ష రాజ్ కుమార్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు కేవలం 5 నిమిషాలపాటు వ్యాయామం చేసినా అద్భుత ఫలితాలు.. కానీ ఇలా చేయాలి..



వారంలో ఐదు రోజులపాటు క్రమంగా వ్యాయామం చేయాలని ఉత్సాహంగా ప్రారంభించి, కొద్ది రోజుల్లోనే ఆ ఉత్సాహం తగ్గిపోవడం చాలా మందికి ఎదురయ్యే సాధారణ సమస్య. దీంతో స్థిరమైన వ్యాయామ అలవాటు కొనసాగించడం కష్టమవుతుంది. అయితే వ్యాయామం విషయంలో ఏదైనా చేయడం, ఏమీ చేయకపోవడం కంటే మంచిదే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పలు అధ్యయనాల ప్రకారం రోజుకు కేవలం ఐదు నిమిషాల వ్యాయామం చేసినా కూడా గణనీయమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. తాజాగా జర్నల్ ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, వారానికి రెండు సార్లు ప్రధాన కండర సమూహాలపై వ్యాయామం చేస్తే శక్తి, కండరాల పరిమాణం, మొత్తం శారీరక పనితీరులో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తుందని వెల్లడైంది.

**రెసిస్టెన్స్ ట్రైనింగ్..** 30వేల మందికి పైగా డేటాను విశ్లేషించిన తర్వాత నిపుణులు క్లిష్టమైన జిమ్ రొటీన్లకు బదులుగా సులభమైన, అందరికీ అనువైన విధానాన్ని ప్రాముఖ్యంగా సూచించారు. ఫిట్‌నెస్ విషయంలో క్లిష్టత కంటే నిరంతరతే ముఖ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ అధ్యయనం ప్రకారం కూర్చునే జీవనశైలిని విడిచిపెట్టి ఏదైనా ఒక రకమైన రెసిస్టెన్స్ ట్రైనింగ్ ప్రారంభించడం దీర్ఘకాల ఆరోగ్యానికి అత్యంత ప్రభావవంతమైన మార్గమని చెప్పారు. సాధారణ వ్యాయామాలే కండర బలం, సమతుల్యత, నడక వేగం, మొత్తం ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తాయని వెల్లడైంది. అధ్యయనం ప్రధానంగా 5 ముఖ్య అంశాలను సూచించింది. మొదటిగా, వారానికి రెండు రోజుల వ్యాయామమే సరిపోతుంది. ప్రధాన కండరాలన్నింటినీ టార్గెట్ చేసేలా వారానికి రెండు సార్లు వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. జిమ్ తప్పనిసరి కాదని కూడా పరిశోధన చెబుతోంది. భారీ బరువులు లేదా ఖరీదైన యంత్రాలు అవసరం లేదు. రెసిస్టెన్స్ బ్యాండ్లు, బాడీవెయిట్ వ్యాయామాలు, ఇంట్లో చేసే సాధారణ రొటీన్లు కూడా సమానంగా ప్రయోజనకరంగా ఉంటాయి.

**నిరంతరంగా సాగాలి..** ఇక తదుపరి అంశం, తీవ్రత కంటే నిరంతరత ముఖ్యం. క్లిష్టమైన ప్లాన్ లేదా ప్రత్యేకమైన టెక్నిక్స్ అవసరం లేకుండా, క్రమంగా వ్యాయామం కొనసాగిస్తే సరిపోతుందని నిపుణులు పేర్కొన్నారు. వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా వ్యాయామాన్ని మార్చుకోవచ్చని కూడా సూచించారు. శక్తి పెంచుకోవాలంటే ఎక్కువ బరువులు తక్కువ రిపిటేషన్లతో ఎత్తాలి. కండరాల పెరుగుదల కోసం వారానికి ప్రతి కండర సమూహానికి సుమారు 10 సెట్లు చేయడం మంచిది. పవర్ పెంచుకోవాలంటే వ్యాయామం సమయంలో బరువును వేగంగా మోసే ప్రయత్నం చేయాలి.

**అతిగా వ్యాయామం వద్దు..** అదేవిధంగా అతిగా వ్యాయామం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. కండరాలు పూర్తిగా అలసిపోయే వరకు ట్రైనింగ్ చేయాల్సిన అవసరం లేదని, ఇది ముఖ్యంగా ప్రారంభదశలో ఉన్నవారికి, వయోవృద్ధులకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు చూపించే క్లిష్టమైన ప్రోగ్రామ్స్ వల్ల గందరగోళానికి గురైన వారికి ఈ మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఇంట్లో 20 నిమిషాల బాడీవెయిట్ వ్యాయామం చేయడం లేదా రెసిస్టెన్స్ బ్యాండ్లతో చిన్న సెషన్ అయినా వారానికి రెండు సార్లు కండరాలకు పని ఇవ్వడం ముఖ్యం. సరళమైన, నిలకడైన వ్యాయామ పద్ధతే దీర్ఘకాల ఆరోగ్యానికి కీలకమని నిపుణులు చెబుతున్నారు. నిరంతరతే విజయానికి మూలమని వారు సూచిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘంలో
# కీలక నియామకం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏడుకొండల వెంకటేశం ఏకగ్రీవ ఎన్నిక





**నల్గొండ ఏప్రిల్ 17 వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ టి.కె. శ్రీనివాస్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, వృత్తిదారుల అభ్యున్నతి,యువతలో చైతన్యం పెంపు వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి ఏడుకొండల వెంకటేశం గారిని రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆయన ఎన్నుకోబడటం పట్ల సమావేశంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.సంఘ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం, వృత్తిదారుల హక్కుల సాధనలో వెంకటేశం చురుకైన నాయకత్వం ప్రదర్శిస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.కొత్త బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని,ప్రతి సభ్యుడికి న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బండారు బిక్షపతి, సలహాదారులు రామచంద్రయ్య, ఈ.ఎన్. అశోక్,ఉపాధ్యక్షులు ఓదెల చందర్ రావు కొత్తపల్లి బుచ్చన్న,సాయిలు,వీరేశం కార్యదర్శులు నాగపూర్ నగేష్,రాధారపు బిక్షపతి సహాయ కార్యదర్శులు జిల్లెల శంకరయ్య కొత్తపల్లి జయసింహ పాల్గొన్నారు.అలాగే రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే.శ్యాం కుమార్,వృత్తిదారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండాల గోవర్ధన్ మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి మల్లెల ఉషారాణి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు,ఖమ్మంపాటీ సత్యనారాయణ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య,నిమ్మలూరి శ్రీనివాస్ ,కార్యనిర్వహక కార్యదర్శులు చందూర్ బాబు,ఆవునూరి రామన్న అన్నాజీపేట సాయిలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమావేశం ద్వారా సంఘ ఐక్యత మరింత బలపడినదని, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఇక్ఫాయి లా స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైన ఐకాన్ 2026





### 300 మందితో దౌత్య సదస్సు సందడి
### "డిప్లొమసీ రీడిఫైండ్" థీమ్‌తో
### మూడు రోజుల కాన్ఫరెన్స్‌కు శ్రీకారం

**శంకర్ పల్లి, వెలుతురు ఏప్రిల్ 17 :** ఇక్ఫాయి లా స్కూల్, ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్‌లో ఐసీఎఫ్ఏఐ కాన్ఫరెన్స్ ఆఫ్ నేషన్స్ (ఐకాన్) 10వ ఎడిషన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఐఎఫ్హైచ్ఈ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది. "డిప్లొమసీ రీడిఫైండ్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సు, విద్యార్థి ఆధ్వర్యంలో జరిగే ప్రముఖ యునైటెడ్ నేషన్స్ సిమ్యులేషన్ కార్యక్రమంగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థల నుంచి 300కి పైగా విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం విశేషం.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.వి. సీతాపతి మాట్లాడుతూ, సమాజానికి బాధ్యతగల నాయకులను తీర్చిదిద్దడంలో దౌత్యం, చట్ట అవగాహన, విధాన పరిజ్ఞానం కీలకమని పేర్కొన్నారు. అకడమిక్ జ్ఞానాన్ని ప్రాయోగిక అనుభవంతో అనుసంధానించే ఐకాన్ వంటి వేదికలను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా ఐఎఫ్హైచ్ఈ వైస్ చాన్సలర్ (ఇన్‌చార్జ్) ప్రొఫెసర్ టి. కోటి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, వాదన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఇటువంటి సదస్సులు కీలకమని తెలిపారు. ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పూజారి రవిశేఖరరాజు మాట్లాడుతూ, ఐకాన్ సంవత్సరాలుగా ప్రతిష్టాత్మక అకడమిక్ వేదికగా ఎదిగిందని, క్రమశిక్షణతో కూడిన మేధోపరమైన చర్చలకు ఇది ప్రసిద్ధి చెందిందని అన్నారు. డీన్ ప్రొఫెసర్ వై. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, గ్లోబల్ గవర్నెన్స్, పబ్లిక్ పాలసీ, అంతర్జాతీయ దౌత్య వ్యవస్థలపై లోతైన అవగాహన కల్పించడం ఈ కాన్ఫరెన్స్ లక్ష్యమని వివరించారు. అసిస్టెంట్ డీన్ డా. ఎ. అరుణ్ కుమార్ స్వాగత ప్రసంగం చేయగా, ఐకాన్ 2026 కన్వీనర్ శ్రీమతి శ్రీదేవి డి. శేట్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం అకడమిక్ ప్రతిభ, నాయకత్వం, సహకారానికి ప్రతిబింబంగా నిలుస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థల మాదిరి సమావేశాల్లో పాల్గొని సమకాలీన విధానాలు, చట్ట, పరిపాలన, దౌత్య అంశాలపై చర్చలు జరుపనున్నారు. ఈ వేదిక ద్వారా పరిశోధన, ప్రజెంటేషన్, చర్చా నైపుణ్యాలు, నిర్ణయాత్మక సామర్థ్యాలు అభివృద్ధి చెందనున్నాయి. ఐకాన్ 10వ ఎడిషన్ సందర్భంగా ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ భవిష్యత్ న్యాయవాదులు, విధాన రూపకర్తలు, దౌత్య నిపుణులను తీర్చిదిద్దే ప్రముఖ వేదికగా తన స్థానాన్ని మరింత బలపరుస్తోంది.

# మల్కాజ్గిరి ఫ్యామిలీ కోర్టులో కొత్త జడ్జీల బాధ్యతల స్వీకారం



### న్యాయ వ్యవస్థకు మరింత బలం

**కుషాయిగూడ, ఏప్రిల్ 17 వెలుతురు :**మేడ్చల్ఉమల్కాజ్గిరి జిల్లా ఫ్యామిలీ కోర్టులో కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు శుక్రవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. హానరబుల్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా రాచపూడి శ్రీదేవి, అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా కె. ఉమాదేవి బాధ్యతలు చేపట్టడంతో కోర్టు వ్యవహారాలకు కొత్త ఊపు రానుంది.ఈ సందర్భంగా మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కోర్టును సందర్శించి, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కోర్టు వ్యవహారాలు పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తాము సంపూర్ణ సహకారం అందిస్తామని బార్ సభ్యులు హామీ ఇచ్చారు.ఫ్యామిలీ కోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం కావడం, ప్రజలకు త్వరిత న్యాయం అందడం వంటి అంశాల్లో కొత్త జడ్జీల పాత్ర కీలకంగా ఉండబోతుందని న్యాయవర్గాలు అభిప్రాయపడ్డాయి.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్ ఎన్, నరేందర్, నరేష్, శోభా రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.కొత్త జడ్జీల నియామకంతో ఫ్యామిలీ కోర్టులో న్యాయసేవలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని స్థానిక న్యాయవాదులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ రియల్ ఎస్టేట్ మోసం బట్టబయలు - కాప్రా కాలనీలా సమాఖ్య కార్యదర్శి అరెస్ట్

### 200 గజాల ప్లాట్‌పై నకిలీ రిజిస్ట్రేషన్
### దశాబ్దాలుగా సాగిన మోసం బహిర్గతం
### ముగ్గురు అరెస్ట్ ఉ మరికొందరు పరారీలో
### ప్రత్యేక బృందాల గాలింపు

**కీసర, ఏప్రిల్ 17 (వెలుతురు):**కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ రియల్ ఎస్టేట్ మోసం కేసు వెలుగులోకి వచ్చింది. రాంపల్లి దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలో ఉన్న ఓ ప్లాట్‌కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి, పలువురికి విక్రయించిన సంఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ కేసులో కాప్రా కాలనీలా సమాఖ్య ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుకర్ రెడ్డి సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్లాట్ నంబర్ 235 (సర్వే నంబర్లు 263/పార్ట్ & 264) విస్తీర్ణం 200 చదరపు గజాలు. ఈ స్థలానికి అసలు యజమాని గంగాధర వీరయ్య. ఆయన ఈ స్థలాన్ని తన కుమార్తె లీలావతికి గిఫ్ట్ డీడ్ రూపంలో బదిలీ చేశారు.



అనంతరం లీలావతి 2022 మార్చి 29న గంగి మల్లేష్‌కు విక్రయించగా, ఆయన స్థలాన్ని స్వాధీనం చేసుకుని కాంపౌండ్ వాల్ నిర్మించారు.అయితే, ఇటీవల గంగి మల్లేష్‌కు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ రావడంతో ఆయన కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టగా అసలు మోసం బయటపడింది.

దర్యాప్తులో ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి (ఎ1) అసలు డాక్యుమెంట్లు తనకు లభించడంతో, తన సహచరులు గుడిబాటి రమేష్ రెడ్డి (ఎ3), తుమ్మల మధుకర్ రెడ్డి (ఎ4)లతో కలిసి కుట్ర పన్నినట్లు తేలింది. అసలు యజమాని స్థానంలో నచ్చు రామస్వామి (ఎ2) అనే వ్యక్తిని చూపిస్తూ 2004లోనే నకిలీ రిజిస్ట్రేషన్ చేయించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా భూమిని పలువురికి విక్రయిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసులో ఎ1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎ3 గుడిబాటి రమేష్ రెడ్డి, ఎ4 తుమ్మల మధుకర్ రెడ్డి లను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.ఇంకా ఎ2 నచ్చు రామస్వామి సహా మరికొందరు నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ సందర్భంగా కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ, భూములు కొనుగోలు చేసే ముందు పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, యజమాని వివరాలు పూర్తిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

**ప్రజలకు హెచ్చరిక:**

రియల్ ఎస్టేట్ లావాదేవీలలో అప్రమత్తంగా ఉండకపోతే ఇలాంటి మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని పోలీసులు స్పష్టం చేశారు.

# ఘనంగా మంచాల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మంచాల వెలుతురు ఏప్రిల్ 17:**మంచాల మండలం మంచాల తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ని ఘ నంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుబియాన తెలంగాణ ప బ్లిక్ పాఠశాల మంచాల పాఠశాల లోజరుగుతున్న కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనుల గురించి కన్వీ నర్ ఝాన్సీరాణి గారు తెలియజేశారు అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈకార్యక్రమానికి ఎస్ డిఎం సి కమిటీ సభ్యులు అశ్వాల



బాలరాజువెంకటేష్ సుధాకర్ ముత్యాలు ఆంజనేయులు శ్రీనివాస్ రెడ్డి రాణి కీర్తన రాధిక విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సలీంఖాన్ తుల్జారామ్ సుదర్శన్ సుమలత సాయి కుమార్ దివ్య సిఆర్ పి జగదీష్ గిరీష్ ఐ ఈ ఆర్ పి యాదయ్య సత్యనారాయణ.ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉద్యోగఉఉపాధ్యాయుల డిమాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

### చేవెళ్లలో మెమోరాండం సమర్పణ



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 17 :** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీజీ జేఏసి అధ్యక్షులు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చేవెళ్లలో కీలక ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీవో గారికి, శంకర్‌పల్లి మండలం ఎమ్మార్వో గారికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తోందని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మూడు సంవత్సరాలుగా అమలు కాకుండా ఉన్న పీఆర్‌సీని తెలంగాణ అవతరణ దినోత్సవం అయిన జూన్ 2 లోపు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్‌జీటీ యూనియన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేసి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. టీపీయూఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా పెన్షన్ బకాయిలను సమయానికి చెల్లించేలా చూడాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి వారి వేతనాలను నిర్దిష్ట సమయానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. జీపీఓ యూనియన్ తరపున ఖాదర్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని హెల్త్ కార్డులను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ గౌరవ అధ్యక్షులు మాలీస్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఎస్‌జీటీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మండల బాధ్యులు బాలరాజు, పాండు, జీపీఓ యూనియన్ అధ్యక్షులు ఖాదర్ అలీ, ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్, జంగయ్య, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. మండల ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఏప్రిల్ 17:**అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ముగ్గురు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను శుక్రవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 130 – కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు రామ్ వినోద్ కుమార్ తండ్రి రామ్ గౌరీ శంకర్ కు రూ. 2,00,000/– (రెండు లక్షల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ కు పద్మా నగర్ కు చెందిన జి.జగన్ తండ్రి జి.కిష్టయ్యకు 1,50,000/– లక్షలు ( లక్షా యాభై వేల రూపాయలు) మంజూరు కాగా ఇంకొక లబ్ధిదారుడు జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్ శ్రీనివాస్ నగర్ కు చెందిన రుద్రరాజు సాయి బాబా రాజు తండ్రి ఆర్. రామచంద్ర రాజుకు రూ. 1,00,000/– (లక్షా రూపాయలు) మంజూరు కాగా మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ సన్నా కవిత శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, గుబ్బల లక్ష్మీనారాయణ, విజయ్, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కిలాతండా గ్రామంలో విద్యుత్ అభివృద్ధికి కొత్త అడుగు





**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 17:** శంకర్ పల్లి మండలంలోని మొక్కిలాతండా గ్రామంలో శుక్రవారం విద్యుత్ సదుపాయాల అభివృద్ధి దిశగా ముఖ్యమైన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ వి. శాంతమ్మ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ నిధులతో పాలకవర్గ సభ్యుల సమక్షంలో రెండు చోట్ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఒకటి 160 కెవీ, మరొకటి 100 కెవీ సామర్థ్యంతో ఏర్పాటు చేయబడింది. ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, తరచుగా ఎదురయ్యే లో వోల్టేజ్ సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సౌకర్యాల పెంపుదలే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ గారు పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన లైన్మన్ యాదగిరి గారు, ఏ ఈ ప్రవీణ్ మరియు వారి టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సమన్వయం మరియు శ్రమ వల్ల ఈ పనులు సమయానికి పూర్తయ్యాయని ఆమె అభినందించారు. గ్రామ ప్రజలు కూడా ఈ అభివృద్ధి కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు నాయక్, కిషన్ నాయక్, నార్య నాయక్, రాములు నాయక్, గోపాల్ నాయక్, డాక్య నాయక్, కమల్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును'భారత్-పాకిస్తాన్' విభజనతో పోల్చడం దేశద్రోహం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 17:** బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ పార్లమెంట్ లో చట్టం చేసి రాజ్యాంగబద్ధంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి పాల్పడటం లాంటిదని బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ అన్నారు. తేజస్వీ సూర్య పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ అగ్రనాయకత్వం పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.దశాబ్దాల పోరాటం, ఎందరో అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిన అనివార్యత ఏర్పడింది. బీజేపీ అగ్రనాయకత్వం ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మీద పలు సందర్భాల్లో దాడి చేస్తున్నది.మిడిమిడి జ్ఞానంతో తేజస్వీ సూర్య తెలంగాణ ను అవహేళన చేస్తుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు నోరెత్తకపోవడం దుర్మార్గం.

## రామన్నపేట తైబజార్ వేలం రికార్డు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 17:** గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట 77,000 గా గవర్నమెంట్ పాట నిర్వహించగా దానికి 15 మంది వేలంపాటలో పాల్గొన్నారు. అత్యధికంగా లగ్గోని యాదగిరి ఒక లక్ష 68 వేలకు దక్కించుకోవడం జరిగింది వారికి రామన్నపేట పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు జయప్రదం చేయండి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 17:** తేదీ 17 -4 -2026 యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ మాట్లాడుతూ రేపు హైదరాబాదు తార్నాకలోనీ మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లోజరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సదస్సు ను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని కోరారు. మీకు నిక్కాసైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల స్థలం ఉద్యమకారులకు పెన్షన్లు మరియు ప్రభుత్వ పథకాలలో 20% కేటాయించాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులవి గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. మరియు ఉచిత హెల్త్, బస్సు కార్డులు ఇవ్వాలని జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే తరహా ఇక్కడ తెలంగాణ ఉద్యమకారులకు సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, గద్దం యాదగిరి, పెండం రవి, శ్రీ రామోజీ నరసింహ చారి, కురుమ శంకరయ్య ఆల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల నిరసన .



**మోత్కూర్, ఏప్రిల్ 17, (వెలుతురు న్యూస్):** ఉద్యోగస్తుల న్యాయపరమైన సమస్యల సాధనకై, ఉద్యోగస్తుల జాయింట్ ఆక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈరోజు మోత్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయశీ నందు, మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జ్ లతో నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడం లో భాగంగా తొలి అడుగు వేశామని,ఉద్యోగస్తుల సహనశీ , ఓర్పు కోల్పోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు.ఉద్యోగస్తులు ప్రభుత్వంలో భాగమే అనే చెప్పే ప్రభుత్వాలు, ఉద్యోగస్తుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నాయని విమర్శించారు.సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లడంలో ఉద్యోగస్తుల పాత్ర ( ముఖ్యంగా పంచాయతీరాజ్ ఉద్యోగస్తుల),కృషి వర్ణించరానిదని,99 రోజుల ప్రజా పాలన -ప్రణాళికలు వంటి కార్యక్రమాలలో పంచాయతీ రాజ్ శాఖ ముందుండి నాయకత్వం వహిస్తుందని అన్నారు . ఉద్యోగస్తులకు రావాల్సిన ౖా=జ, ఐదు ఑.ూ. లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని ,ఆర్థిక ఇబ్బందుల సాకుతో, దాటవేత ధోరణి అవలంబించడం అంటే, ఉద్యోగస్తుల సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది అన్నారు .రానున్న రోజుల్లో ఉద్యోగస్తులు మరో సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ లాంటి కార్యక్రమాలు చేపట్టడానికి వెనకాడబోమని ప్రభుత్వానికి, ఈనాటి కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నామని హెచ్చరించారు.ఈనాటి కార్యక్రమంలో వీూఱూ బాలాజీ గారు, వీూా పైళ్ల జనార్దన్ రెడ్డి, సూపరింటెండెంట్ దయాకర్, జీతీ౼ాంంఱ జయమ్మ, టైపిస్ట్ సమీ, ఆఫీస్ సబార్డినేట్స్ శంకర్,చంద్రమౌళి, రేణుక మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలు... బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్వీ

కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్వీ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించింది. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ విభజనను పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను, తెలంగాణ ప్రజల మనోభావాలను బీజేపీ ఎంపీ కించపరిచాడని అన్నారు.తన వ్యాఖ్యలకు గాను బీజేపీ ఎంపీ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం ఎదుట తేజస్వీ సూర్య చిత్రపటాన్ని దగ్ధం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతల హంగామా నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు బీఆర్ఎస్వీ నేతలను అదుపులోకి తీసుకున్నారు.కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్యపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణ, ఏపీ విభజనను భారత-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ వ్యాఖ్యలు చేయడానికి నిరసనగా బీజేపీ ఎంపీపై పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ఫిర్యాదు చేయనున్నారు.

## అంగరంగ వైభవంగా....

# గట్టు రంగాచార్యుల స్వామివారి షష్టిపూర్తి మహోత్సవం

### ఐదు రోజుల ఉత్సవాలతో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వైభవం





**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 ( వెలుతురు )** ప్రముఖ దివ్య క్షేత్రం యాదగిరిగుట్ట సమీపంలో గల రామాజీపేట యాదాద్రి ఎస్ ఎన్ వి ఎస్ గోశాల సేవా సంస్థ నిర్వాహకులు , ప్రముఖ అర్చకులు గట్టు అరుంధతి రంగాచార్య స్వామి వారి షష్టిపూర్తి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు ఐదు రోజులపాటు వివిధ కార్యక్రమాలు మహాద్భుతంగా ఆధ్యాత్మిక వాతావరణం లో భారీ ఎత్తున హాజరైన గట్టు రంగాచార్యుల అభిమానులు , శిష్యులు, ప్రముఖులు విఐపి ల కన్నుల పండువగా సమక్షంలో నిర్వహించారు. సోమవారం రోజున విశ్వక్సేన ఆరాధన , రక్షాబంధనంతో కార్యక్రమం ప్రారంభం కాగా 14వ తేదీ మంగళవారం శ్రీ సుదర్శన నరసింహ హోమం , 15వ తేదీ బుధవారం అష్టోత్తర దివ్య దేశ ఆరాధన , 16 వ తేదీ గురువారం సూర్య నమస్కారాలు, అరుణ మండపారాధన, అరుణ హోమం నిర్వహించారు . 17వ తేదీ శుక్రవారం రోజున నవగ్రహ దశ దానాలు, మహా పూర్ణాహుతి నిర్వహించారు. గట్టు రంగాచార్యులు అరుంధతి దంపతులకు అభిషేకం , పాదపూజ, పట్టు వస్త్రాల అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు రంగాచార్యులు అరుంధతి దంపతులకు అత్యంత వైభవంగా తులాభారం నిర్వహించారు. వైభవంగా నిర్వహించిన ఈ షష్టిపూర్తి కార్యక్రమానికి స్థానికులు ప్రముఖులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది పెద్దలు విచ్చేసి గట్టు రంగాచార్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు మంగళగిరి నరసింహమూర్తి, గట్టు రంగాచార్యులు స్వామివారి కుమారుడు , కోడలు గట్టు వంశీకృష్ణమాచార్యులు భార్గవి, కూతురు, అల్లుడు మోటుపల్లి సుప్రజా శ్రవణ్ కుమార్ ఆచార్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రాజకీయ వేడి

### ఫార్మాసిటీ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం

### ఒకరినొకరు సవాలు విసురుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో బయటకు వెళ్లకుండా దిబ్బంధం చేసిన పోలీస్ అధికారులు

### మేడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు







**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 17:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం ఫార్మాసిటీ భూముల్లో అక్రమాలు జరిగాయి అంటూగ త కొన్నిరోజులుగా బిఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్యవిమర్శలకు ప్రతి విమర్శచేస్తూ సవాళ్లకు ప్రతి సవాళ్లు విసురుతూ మాటలు యుద్ధం నడుస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఫార్మాసిటీ భూముల్లో అక్రమాలు చే శారు రైతులకు అన్యాయం చేశారుఅని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పై తనదైన శైలిలో ఆరోపణలు చేస్తూ విమర్శించారు మీడియాలో వచ్చిన ఆరోపణలు చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మద్దతుగా ప్రెస్ మీట్ పెట్టి మానాయకుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఫార్మాసిటీ భూముల్లో ఎలాంటి అక్రమాలు చేయలేదు అక్రమాలు చేశారని ని రూపిస్తే మేము దేనికైనా సిద్ధమే అని సవాల్ విసురుతూ ఎక్కడ అయితే అక్రమాలు జరిగాయో అక్కడికే మేము వస్తాం అని మీరు సిద్ధమా అని17వ తేదీ శుక్రవారం రోజు మేడిపల్లి గ్రామానికి రావాలని ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు సవాల్ విసిరిన ప్రకారం బి ఆర్ఎస్ పార్టీ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి.పెద్దఎత్తు నమేడిపల్లి గ్రామానికి చేరుకొని టెంట్లు వేసి ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి రావాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావాలి అక్రమాలు ఏమిటో బయట పెట్టాలి అని పెద్దఎత్తున ఆందోళన చేశారు మేడిపల్లి గ్రామంలో ముందు గానే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు ఆందోళన చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)ని బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఇబ్రహీంపట్నంక్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు ముందుగానే పసిగట్టిన పోలీస్ అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఇబ్రహీంప ట్నం ఏసిపి సీఐ బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంవద్దకు చేరుకొని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రె డ్డిని ఇతర నాయకులు బయటకు రాకుండా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని దిగ్బంధం చేశారు గత కొన్ని రోజుల నుండి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ విషయంలో విమర్శలకు ప్రతి విమర్శలు చేసుకొని ఇరు పార్టీల మధ్య రాజకీయ వేడి పుట్టించారు మళ్లీ ఇప్పుడు ఫార్మాసిటీ భూముల విషయంలో అక్రమాలు జరిగాయి అంటూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు విమర్శలకు ప్రతి విమర్శలు సవాళ్లకు ప్రతిసవాలు చేసుకుంటూ ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలో ఆందోళన కలిగిస్తున్నారు మేడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకు డు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్రమాలు చేశారని విమర్శించినప్పుడు అక్రమాలు ఏ మిటో బయట పెట్టాలిఎక్కడో కూర్చుని విమర్శలు చేయడంకాదు ఎక్కడైతే అక్రమాలు జరిగాయి అన్నారో అక్కడికే నేను వచ్చాను అక్రమాలు నిరూపించాలి అని ఆగ్రహంవ్యక్తం చేశారు పోలీస్ అధికారులు అక్రమం గా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు అన్నారు కాంగ్రెస్ పార్టీ బిఅర్ ఎస్ పార్టీల మధ్య రగులుతున్న వేడి ఎప్పుడుచల్లారుతుందో వేచి చూడాలి

# మంచాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు కొర్ర శ్రీనివాస్ నాయక్



**మంచాల వెలుతురు ఏప్రిల్ 17:** మంచాల మండలం కేంద్రంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు కొర్ర శ్రీనివాస్ నాయ క్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో రైతులు ఎక్కువగా యా సింగి వరి పంట వేశారు అన్నారు ఈ ఏడాది వరి పంటలు బాగా పండాయి అన్నారు రైతులు పండించిన వరి పంట కొనుగోలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు ప్ర భుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే మధ్య దళారుల చేతుల్లో రైతులు పూర్తిస్థాయిలో నష్ట పోయే ప్రమాదం ఉంది అన్నారు గత ఏడాది మన రాష్ట్ర ప్రభుత్వంవరి క్వింటాలుకు 2360 రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసింది అని అన్నారు గ్రామాలలో మధ్య దళారులు1600 వందలు 1700వందలకు కొ నుగోలు చేసి రైతులను మోసం చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు దళారుల చేతుల్లో మోసపో కుండా డి సి ఎం ఎస్ ఐకెపి కొనుగోలు కేంద్రాలు వెంటనే పార్టీ చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అగ్రికల్చర్ జె డి ఎ యంత్రాంగం అధికారులు స్పందించి రైతులు నష్టపోకుండా వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసి రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు

# ప్రమాదాల్లో ప్రాణరక్షణకు గోల్డెన్ అవర్ కీలకం

**హుగ్గెల్లి చౌరస్తాలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం...**

**షాపు యజమానులకు CPR శిక్షణ, అత్యవసర సేవలపై మార్గదర్శనం**



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 17** రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడడంలో "గోల్డెన్ అవర్" కీలక పాత్ర పోషిస్తుందని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ తెలిపారు. ాూతీతీఱజవ ాూశ్రీఱజవ కార్యక్రమం 5వ రోజు భాగంగా జహీరాబాద్ పరిధిలోని హుగ్గెల్లి చౌరస్తాలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ షాపుల యజమానులను ఆహ్వానించి, ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అంబులెన్స్ సిబ్బంది, బాలాజీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మనోజ్ కుమార్ పాల్గొని గాయపడిన వ్యక్తికి మొదటి గంటలోనే సరైన వైద్యం అందించడం ఎంత ప్రాణరక్షణకు దోహదపడుతుందో వివరించారు. "గోల్డెన్ అవర్"లో ఆలస్యం చేయకుండా బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరమని, అదే సమయంలో ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తెలిపారు. ప్రమాద బాధితుడు అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు లేదా గుండె ఆగిన సందర్భాల్లో జూ= (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎలా చేయాలో ప్రత్యక్షంగా ప్రదర్శించి, షాపు యజమానులతో ప్రాక్టికల్‌గా చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీ నాథ్ మాట్లాడుతూ, ప్రమాదాల సమయంలో ప్రజలు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేయాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో ప్రాణరక్షణపై చైతన్యం పెంచడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణపై ఆసక్తి చూపించారు.

# జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిపిఆర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం

**పోలీసులు, అంబులెన్స్ డ్రైవర్లకు ప్రత్యక్ష శిక్షణ....**

**గోల్డెన్ అవర్‌లో ప్రాణరక్షణకు సిపిఆర్ కీలకం....**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అత్యంత కీలకమైన కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) పై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ సైద నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలాజీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సమద్, సంరోహి హాస్పిటల్ డాక్టర్ అమెర్, మేనేజర్ కుమార్ తదితరులు పాల్గొని సిపిఆర్ విధానాన్ని సిబ్బందికి వివరించారు. ఎస్ఐ కె. వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 15 మంది అంబులెన్స్ డ్రైవర్లు మరియు పోలీసు సిబ్బందికి ప్రత్యక్ష డెమో ద్వారా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గుండెపోటు, శ్వాస ఆడకపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకునేలోపు తొలి కొన్ని నిమిషాలు 'గోల్డెన్ అవర్'గా పరిగణించబడతాయని తెలిపారు. ఆ సమయంలో సరైన పద్ధతిలో సిపిఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ఛాతీపై సరైన ఒత్తిడి కలిగించడం ద్వారా మెదడు మరియు ఇతర ముఖ్య అవయవాలకు రక్తప్రసరణ కొనసాగుతుందని, ఇది ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసులు మరియు అంబులెన్స్ డ్రైవర్లు ప్రజలకు మొదటి స్పందనదారులుగా పనిచేస్తారని, ప్రమాద స్థలాలకు ముందుగా చేరుకునే వారు వీరేనని పేర్కొన్నారు. అందువల్ల వారికి సిపిఆర్ వంటి ప్రాథమిక వైద్య పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అనంతరం పాల్గొన్న సిబ్బందికి సిపిఆర్ పద్ధతులపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణలో పాల్గొన్న పోలీసులు, అంబులెన్స్ డ్రైవర్లు ఈ కార్యక్రమం తమ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే నైపుణ్యాలు పెంపొందించుకోవడం సాధ్యమైందని నిర్వాహకులు తెలిపారు.

# న్యాల్కల్ మండలంలో భూసార పరిరక్షణపై విస్తృత అవగాహన






**మట్టి పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగంతో దిగుబడులు పెంచాలని నిపుణుల సూచనలు...**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని మల్గి, మిరియంపూర్, రత్నాపూర్ గ్రామాలలో డి.డి.యస్‌ఉకేవీకే ఆధ్వర్యంలో భూమి సుపోషణ, సంరక్షణ మరియు సమతుల్య ఎరువుల యాజమాన్యంపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రైతులు, మహిళా రైతులు, గ్రామ సర్పంచులు మరియు వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.డి.యస్‌ఉకేవీకే భూసార పరీక్ష నిపుణుడు ఈ. స్వామి మాట్లాడుతూ మట్టి పరీక్షల ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. రైతులు తమ పొలాల నుండి మట్టి నమూనాలను సరైన విధానంలో సేకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. నమూనాలు తీసుకునే సమయం, పద్ధతి గురించి ప్రాక్టికల్‌గా ప్రదర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలు, ఉదజని సూచిక (జూ౧), నీటిలో కరిగే లవణాల శాతం, సేంద్రియ కార్బన్ వంటి ముఖ్య అంశాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ వివరాల ఆధారంగా రైతులు సరైన యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే పంట దిగుబడులు మెరుగుపడటమే కాకుండా ఖర్చులు కూడా తగ్గుతాయని చెప్పారు. భూమి ఆరోగ్యం కాపాడుకోవడంలో మట్టి పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. అనంతరం పంటల యాజమాన్య శాస్త్రవేత్త వి. రమేష్ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని, వాటి ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. అనవసరంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం ద్వారా వ్యయభారం తగ్గుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒకే పంట సాగు చేయకుండా, కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేపట్టాలని సూచించారు.
అంతర పంటల సాగు ద్వారా భూమిలో పోషకాలు సమతుల్యంగా వినియోగించబడతాయని, రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. వర్మికంపోస్ట్, ఘనజీవామృతం వంటి సేంద్రియ ఎరువులను తయారు చేసి వినియోగించడం ద్వారా భూమి నాణ్యత మెరుగుపడటంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని వివరించారు. కార్యక్రమం అనంతరం ముందుగా సేకరించిన మట్టి నమూనాల భూసార పరీక్ష ఫలితాలను రైతులకు పంపిణీ చేసి, వాటి ఆధారంగా తీసుకోవాల్సిన చర్యలను నిపుణులు వివరించారు. రైతులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మల్గి గ్రామ సర్పంచ్ ఎం.డి. అమీనాభీ, మిరియంపూర్ సర్పంచ్ నాగేశ్వరి, రత్నాపూర్ సర్పంచ్ పవిత్ర జాజు, డి.డి.యస్ సూపర్‌వైజర్ వినయ్, ప్రహ్లాద్ బాలన్నతో పాటు మహిళా రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.
కార్యక్రమం రైతులకు భూసార పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.

# అమెరికాలో గంజాయితో పట్టుబడిన ఎయిరిండియా కో-పైలట్

**అమెరికా వెలుతురు, ఏప్రిల్ 17** మరో విమానంలో వెనక్కి పంపిన అమెరికా అధికారులు ఎయిరిండియాకు సమాచారం అందించిన అమెరికా అధికారులుఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదన్న ఎయిరిండియాశాన్‌ఫ్రాన్సిస్కోకు చేరుకున్న ఓ ఎయిరిండియా విమానంలోని కో-పైలట్ వద్ద అమెరికా అధికారులు గంజాయిని గుర్తించి, అక్కడి నుంచి వెనక్కి తిప్పి పంపించారు. కో-పైలట్ 'స్టాఫ్ ఆన్ డ్యూటీ' కింద ప్యాసింజర్ క్యాబిన్‌లో ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అతడు విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ క్రమంలో శాన్‌ఫ్రాన్సిస్కో అధికారులు చేసిన తనిఖీల్లో అతడి వద్ద గంజాయి దొరికింది. దీనితో అమెరికా అధికారులు ఎయిరిండియాకు సమాచారం అందించారు. అతడిని మరో విమానంలో భారత్‌కు తిప్పి పంపించారు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనపై ఎయిరిండియా ఫిర్యాదు చేయడంతో డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది. ఈ అంశంపై ఎయిరిండియా సామాజిక మాధ్యమం వేదికగా స్పందించింది. చట్ట ఉల్లంఘనలను తాము ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తెలిపింది. ఇదివరకు కూడా ఒక ఎయిరిండియా పైలట్ ఒకరు వాంకోవర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో విఫలమయ్యాడు. వాంకోవర్ నుంచి ఢిల్లీ రావాల్సిన విమానానికి చెందిన ఆ పైలట్‌ను కెనడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి... టిజిఈజెఏసి నిరసన

**నల్ల బ్యాడ్జీలతో ఆందోళన, ఆర్డీఓకు వినతిపత్రం..**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టిజిఈజెఏసి ఆధ్వర్యంలో నేడు జహీరాబాద్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. దశలవారీ ఆందోళనల్లో భాగంగా వివిధ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిజిఈజెఏసి నాయకులు మాట్లాడుతూ పిఆర్సి రిపోర్టును వెంటనే తెప్పించి జూన్ 2లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను ఒకే దఫాలో చెల్లించడం, నూతన హెల్త్ కార్డులను మంజూరు చేయడం, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జహీరాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ వంశీధర్‌కు, తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవిన్యూ అధికారి దశరథ్‌కు వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియూ టిఎస్, టిఆర్ఈఎస్ఏ, యూటిఎఫ్, టిపిటిఎఫ్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. తులసిరామ్ రాథోడ్, దశరథ్, సిరాజోద్దీన్, జగదీశ్వరయ్య, రాంతీర్థ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ని జూన్ 2 లోపు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావులి






**హైదరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 17** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (౧+జుజీూజ) సమరశంఖం పూరించింది. జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో శుక్రవారంనాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. 2వ పి.ఆర్.సికమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కొత్త విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూూ)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ముఖ్యంగా 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేూజ విజ్ఞప్తి చేస్తోంది. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించబడుతుందని తెలియజేశారు. తదనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డా కే రామారావు,శ్రీనేష్ కుమార్ నోరి, మహేందర్ రెడ్డి,ప్రవీణ్, గోపాల్ నాయక్, పూర్ణచందర్, శాంతి శ్రీ, సైదమ్మ, రాకేష్,యశ్వంత్,అనిత, అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, జీవన్, కృష్ణారెడ్డి,, జగన్మోహన్, రాఘవేందర్, శేఖర్ రెడ్డి, పాండు, యాదగిరి, రాములు, రాజు, బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య, లక్ష్మయ్య, డేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేముల చట్టంపై కేబినెట్ సబ్ కమిటీ.. ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 17** తెలంగాణలోని ఉన్నత విద్యాసంస్థల్లో సామాజిక గుర్తింపు ఆధారిత వివక్షను నిరోధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై "రోహిత్ వేముల తెలంగాణ (ఉన్నత విద్యలో గుర్తింపు ఆధారిత వివక్ష నివారణ) బిల్లు, 2026" రూపకల్పన కోసం ఒక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై అధ్యయనం చేసి, చట్ట రూపకల్పనకు అవసరమైన సిఫార్సులు, సూచనలను సబ్ కమిటీ ప్రభుత్వానికి అందిస్తుంది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జీవో ఆర్టీ నెం. 490ని జారీ చేశారు. వీలైనంత త్వరగా తమ నివేదికను సమర్పించాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.

# శివుడు లేడని చెప్పే చిన్న జీయర్ నీ కులం ఏది

**నీలాంటి వారి వల్లనే హిందుత్వం**

**ప్రశ్నార్థకంగా మారింది**

**ధూప దీప నైవేద్య అర్చక సంఘ**

**ప్రతినిధి శీర్ల వంచ కృష్ణమాచర్యులు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 17** మన భారతదేశంలో శివుడిని దేవుడుగా కొలిచి ఆరాధించే వారు ఎక్కువగా ఉన్నారని అలాంటి దేవ దేవుడు శివుడుని శివుడు లేడని ఒక డిబేట్లో చిన్న జీయర్ స్వామి అనడం హాస్యాస్పదం అని చిన్న జీయర్ స్వామి నీ కులం ఏది అని ధూప దీప నైవేద్య అచ్చుక్క సంఘ ప్రతినిధి శీర్ల పంచ కృష్ణమాచర్యులు ప్రశ్నించారు.చిన్న జీయర్ పాపులర్ ఫిగర్ కానీ నేడు గ్రాఫ్ పడిపోయింది ఎందుకంటె సర్వం సృష్టికర్త అయిన శివున్ని ద్వేషిస్తున్న మీరు నేనే దేవున్ని అని చెప్పుకుంటున్న దైవానికి ఉండాల్సిన జ్ఞానం మీకు ఎక్కడ ఉంది నిలదీశారు. శివదేశి అయినా మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. గతంలో కొందరు ఏడుకొండల నుండి కొన్ని కొండలు తీసేస్తాననీ ప్రగడ్బాలు పలుకుతే వెండికొండకు గుద్దుకొని తునా తునకలై కనుమరుగయ్యారని తెలిపారు. నీకు రాజకీయం ఎందుకు హిందువులలో ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న ఇందుత్వాన్ని మీరు హిందుత్వానికి వెలుగునిస్తారా చీడపురుగులవుతారా ఇది ప్రశ్నించరు . స్మశాన ము ఎక్కడ ఉంటే అక్కడ శివుడు అక్కడనే ఉంటారని అన్నారు. మరి మా మెడలో శివలింగ ధారణ ఉంటుంది లింగ ధారణ చేసుకున్న వారి యొక్క శరీరం స్మశానంతో సమానమా , మరలాగైతే మీరు ఈ భూమ్మీద ఏ స్మశానానికి వెళ్లకుండా ఉంటారా నిజంగా మీరు శరీరంతో కైలాసానికి వెళ్తారా చెప్పండి ఒకసారి వెళ్లి రండి అప్పుడు మిమ్మల్ని పాదపూజ చేసి తల మీద ప్రోక్షణ చేసుకుంటాం అని సవాలు విసిరారు. నీకు ఉండే అహంకారం ఇంత అంత కాదు ఒకరోజు ఆదిశంకరులే లేరు, అంటారు , ఆయన ఏం చేయలేరు అంటారు, మరి మీలాగా వేలకోట్లు పోగు చేసుకుంటే మహానుభావులు అయితారేమో అనుకుంటే ఆయన లక్షల కోట్లు చేసుకునే అంత మహానుభావుడు ఏం ఆశించకుండా వెళ్ళిపోయారు .మీరేమో వెయ్యి కోట్లు వెనకేసుకొని ధనమతంతో మాట్లాడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం అనుకుంటే ఎక్కడైనా శివ భక్తులు అందరమూ మీతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం
ఛండాలంగా కులం ఏదిలేదు కేవలం వృత్తి ఆధారంగా కులం అనిచెప్పు కుంటున్న? వాళ్ళు ఇప్పుడు మార్కెట్లో ఉన్నటువంటి బ్రాహ్మణులుగా చెప్పుకొని చలామణి అవుతున్న అందరూ కూడా చండాలులే. ఈ చండాల అనే పదం కూడా మీరు సృష్టించిందే . ఇప్పుడు విచిత్రం ఏంటంటే ఆ వర్గంలో పుట్టిన మీరు వేషము మార్చుకొని బ్రాహ్మణులు అని చెప్పుకుంటున్నారు నిజానికి మీరు వాళ్ళ చుట్టాలు, దాయాదులే. మీరంతా వశిష్ట అరుంధతి సంతానమే కదా. పరాసరుని గోత్రం చెప్పుకునే వాళ్లే కదా. ఇంకా జంబుకా , సౌనకా మండూకా , గౌతమ , శుఖ , శృంగముని మొదలైన వాళ్లంతా మీ గోత్ర పురుషులే కదాపరాసులు ఎవరో మీకు తెలుసు నా చేత ఎందుకు చేప్పిస్తారు అని తెలిపారు.దేవతలకు వేశ్య అయినటువంటి ఊర్వశీ కొడుకు వశిష్ఠుడు . పాపం ఈయన యొక్క తండ్రి పేరు ఎలా చెప్పగలడు? ఈయన మతంగ ముని యొక్క పుత్రిక అరుంధతి అనే మాదిగ స్త్రీని వివాహం చేసుకున్నాడు,ఆవిడ మహా పతివ్రతగా దేవతలనే శాసించినట్లుగా పురాణాల్లో మరళా మీరే వ్రాశారు అనగా మీ పూర్వీకులు వ్రాశారు. మరి మాదిగ అమ్మాయి కి వేశ్య కొడుకుకి పుట్టిన మీరు ఎలా బ్రాహ్మణులయ్యారు అను ప్రశ్నించారు.
మా జోలికి రాకపోతే మీ రహస్యాలు ఎప్పుడును మేము చెప్పకపోయేవారము. కానీ మీరు మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. కంసాలి, వడ్ల ,అని వృత్తి పేర్లు వాడుతూ వైదిక బ్రాహ్మణులు ,సనాతన బ్రాహ్మణులు, దేవ బ్రాహ్మణులు, శిల్పి బ్రాహ్మణులు, పౌరషేయ బ్రాహ్మణులు, అని వేదములు చేత కీర్తింపబడుతూ ఉన్న విశ్వకర్మ వంశ బ్రాహ్మణులను మీరు ఈ విధంగా అవమానం పరుస్తూ రెచ్చగొట్టినందుకు మీ యొక్క జన్మ రహస్యం మేము చెప్పవలసి వచ్చింది. ఇది కేవలం మనుషుల ద్వారా మీయొక్క ఆవిర్భావం అనుకుంటే ఇక్కడితో ఆగదు. మీ పూర్వీకులు పశుపక్షాదుల్ని సరీసృపాలను కూడా విడిచిపెట్టలేదు. ఆ విధంగా పుట్టిన ఇటువంటి సంతానం కూడా మీకు గోత్రపురుషులే . ఉదాహరణకు కుందేలుకు పుట్టినవాడు జింకకు పుట్టినవాడు కప్పకు పుట్టినవాడు చిలుకకు పుట్టినవాడు ఇంకా చాలా చాలా నక్కకు కుక్కకు పుట్టిన వాళ్లంతా మీకు గోత్రపురుషులే. ఈ విషయంలో నీకు ఏదైనా ఆనం ఉంటే వజ్రసూచి ఉపనిషత్తు చదువుకో . ఇటువంటి జన్మ కలిగిన మీరు ఎట్లా బ్రాహ్మణులయ్యారు.? పురుష సూక్తం ప్రకారం అందులో వర్ణించిన చతుర్వర్ణాలలో మొదటి వర్ణమైన బ్రాహ్మణులము మేమే. దేవతలకు గురువైన బృహస్పతి మా వాడే దేవతల పురోహితులు విశ్వరూప ఆచార్యులు మా వాడే , శుక్రాచార్యులు మా వాడే ,కాశ్యప భృగువు అంగీరస అధర్వణులు వీరంతా పరమాత్మ విశ్వకర్మ యొక్క సంతానమే ఆయన సృష్టియే ఈ దేవతలందరునూ కనుక ఆ విశ్వకర్మ ముఖాల నుంచి పుట్టినటువంటి మేము మా రక్తములో దేవతల అనువంశికత అనగా డిఎన్ఏ కలిగి ఉన్న వాళ్ళం అని అన్నారు. అందుకే మమ్మల్ని దేవబ్రాహ్మణులు అని కూడా అంటారు. ఈ విషయంలో నీకేమైనా సందేహాలు ఉంటే డిబేటింగ్ ఏర్పాటు చెయ్ వచ్చి నిరూపిస్తాను అని సవాలు విసిరారు.ఈ ఆధునిక కాలంలో కూడా మీ కట్టుకథలు పెట్టి కదులు ప్రజలు నమ్ముతారు అనుకుంటున్నారా. ప్రజలకు సాక్ష్యం కావాలి. ఆధారాలు కావాలి. మీ యొక్క కల్పిత కపోల కట్టుకథలు నమ్మే రోజులు మారిపోయాయి.

# ఫలక్ నూమా బస్ డిపో నుండి మైలార్ దేవ్పల్లి వరకు 490 మీటర్ల 4 లైన్ల రోడ్డును ప్రారంభించిన నేతలు.





**హైదరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 17** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసిశాస్త్రిపురంలో 71 కోట్లతో ఆర్ఓబి ప్రారంభించండం జరిగింది.ఫలక్ నూమా బస్ డిపో నుండి మైలార్ దేవ్పల్లి వరకు 490 మీటర్ల 4 లైన్ల రోడ్డును ప్రారంభించిన నేతలు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఓల్డ్ సిటీ అనకుండా ఒరిజినల్ సిటీగా జిహెచ్ఎంసి పరిధిలో హైదరాబాద్ ను దేశంలోనే గొప్ప అంతర్జాతీయ స్థాయి మౌలిక దుపాయాలతో మహానగరంగా తీర్చిదిద్దుతాం.మార్పుకు చిరునామాగా కోట్లాది నిధులతో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ అభివృద్ధి వేగంగా సాగుతుంది. ముఖ్యంగా పర్యాటక ప్రాంతంగా హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్దుతున్నాం. గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ పోకుండా ప్రణాళిక బద్ధంగా హైదరాబాద్ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రహమత్ బేగ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జాయింట్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ రత్నాకర్,అధికారులు ఎస్ ఇ మోహన్ రెడ్డి, డీఈఈ సంపనీ తదితరులు.

## రూ.5 లక్షలకు సుపారీకి ఒప్పించి - ప్రియుడితో కలిసి భర్తను చంపించిన భార్య

**హనుమకొండ వెలుతురు, ఏప్రిల్ 17** ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన కేసులో భార్యతోపాటు నలుగురిని వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతో హనుమకొండ జిల్లా పరకాలలో లావణ్య అనే మహిళ తన భర్త సుమన్ (35)ను హత్య చేయించిన సంఘటన రెండ్రోజుల క్రితం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం రెండు రోజులుగా సంచలనం రేపుతున్న సంగతి తెలిసిందే. సోదరుడు రాజు, ప్రియుడు నరేశ్‌తో కలిసి లావణ్యే భర్తను చంపించినట్లు పోలీసులు నిర్ధరించారు. హత్య చేసిన అనంతరం సుమన్ మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు గుర్తించారు. భర్తను చంపేందుకు లావణ్య రూ.5 లక్షల సుఫారీకి ఒప్పించినట్లు పోలీసులు వెల్లడించారు.అసలేం జరిగిందంటే : హనుమకొండ పరకాల పట్టణానికి చెందిన మడికొండ సుమన్ (35) స్థానికంగా ఉండే ఓ రెస్టారెంట్‌లో పని చేస్తుండేవాడు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య లావణ్య కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం లావణ్య భర్త సుమన్‌కు తెలిసింది. దీంతో ఈ అంశంపై దీనిపై పలుమార్లు ఇంట్లో గొడవలు కూడా జరిగాయి. ఈ వివాదాల నేపథ్యంలో లావణ్య కొద్ది రోజుల కిందట భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రావులపల్లిలోని తన పుట్టింటికి వెళ్లారు.అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు : ఈ నెల(ఏప్రిల్) 3న సుమన్ ఒక్కసారిగా కనిపించకుండా పోయారు. ఆయన తండ్రి సాంబయ్య నాలుగైదు రోజులపాటు ఎక్కడ వెతికినా కుమారుడు ఆచూకీ లభించకపోవడంతో 8న పరకాలలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. చివరకు భార్య లావణ్యపై పోలీసులకు అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. ఈ నెల 4న కొందరితో కలిసి ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం దయ్యాలవాగు సమీపంలో సుమన్‌పై పెట్రోల్ పోసి హత్య చేసినట్లు తేలింది.“ప్లాన్ ప్రకారం ములుగు ప్రాంతానికి పిలిచి మద్యం తాగించి మత్తులో ఉన్న సమయంలో బీర్ బాటిల్‌తో తలపై దాడి చేసి హత్య చేశారు. అనంతరం పెట్రోల్ పోసి కాల్చివేశారు. ఈ ఘటనను వీడియో తీసిన నిందితులు తదుపరి ఆధారాలను చెరిపివేయడానికి మృతదేహం అవశేషాలను వాగులో పడేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని ఘటనాస్థలాన్ని గుర్తించి కాలిన అవశేషాలు, బూడిద, బీర్ బాటిల్ ముక్కలు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నాం. ఈ కేసులో కీలక నిందితులైనా భార్య మడికొండ లావణ్య, ఇమ్మడి నరేశ్, పెండల రాజు, చిరంశెట్టి వెంకటేశ్వర్లు, భూక్యా రాకేశ్‌లను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నాం“ -అంకిత్ కుమార్, వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 17**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోషనిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు.ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా ఖచ్చితంగా కొలవాలని ఆయన ఆదేశించారు. తూకం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అనంతరం సన్న దాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నిల్వ సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎం,శ్రీకాంత్, డి సి రామ్మోహన్, ఎం ఆర్ ఓ, సుమలత, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలకు హెల్మెట్ లు అందజేయడం అభినందనీయం

**చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు అభినందన**

**కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 17**కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర (ఐపీఎస్) ను కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించి రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అత్యధికంగా 189 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,రక్తదానం చేసిన రక్తదాతలకు మంగళవారం రోజున శ్రీ స్వర్ణయుగ పరంజ్యోతి కల్కి ఆలయంలో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించడం జరిగింది,తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడమే కాకుండా,ఇప్పటివరకు 6 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం అభినందనీయమని,ట్రాఫిక్ అవగాహనలో భాగంగా హెల్మెట్ల ను అందజేస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ భారీ ర్యాలీ...



**తిమ్మాపూర్ వెలుతురు ఏప్రిల్ 17:**తిమ్మాపూర్ ఉప మండలం లో ఈనెల 18న తలపెట్టిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రోజున అలుగునూరు నుండి కొత్తపల్లి వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టారు. సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తిమ్మాపూర్ ఉప మండలం పరిధిలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల హిందూ సమ్మేళనాన్ని 18వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. హిందువుల ఐక్యత కోసం తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఉప మండలం పరిధిలోని ఆయా గ్రామ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ అనంతపద్మనాభ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇట్టి హిందూ సమ్మేళన వేడుకల నిర్వాహన జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల సందేశాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్తాద్‌లో 'వింటేజ్' పవన్ కాదు..
# 'వోల్టేజ్' పవన్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. ముఖ్యంగా ఆయన కొత్త సినిమా వస్తుందంటే చాలు.. అందులో వింటేజ్ పవన్ కళ్యాణ్ కనిపిస్తారా అనే చర్చ ఎక్కువగా జరుగుతుంటుంది. ఇటీవల టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోలను దర్శకులు వారి వింటేజ్ స్టైల్ లో చూపిస్తామని హామీ ఇస్తున్న నేపథ్యంలో, అదే అంచనా ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ పై కూడా నెలకొంది. ఇటీవల అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారులో చిరంజీవి వింటేజ్ లుక్ లో కనిపిస్తారని ముందే డైరెక్టర్ చెప్పారు. అలాగే చూపించారు కూడా. ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ రూపొందిస్తున్న కొత్త సినిమాలో వెంకటేష్ ను వింటేజ్ స్టైల్ లోనే చూపిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ సినిమా కూడా అదే దారిలో ఉంటుందని అభిమానులు భావించారు. "మేం వింటేజ్ పవన్ కళ్యాణ్ ను చూపించలేదు. మా సినిమాలో కనిపించేది వోల్టేజ్ పవన్ కళ్యాణ్" అని స్పష్టం చేశారు. ఆ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో వోల్టేజ్ పవన్ కళ్యాణ్ అంటే ఏమిటనే ప్రశ్న కూడా అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. సాధారణంగా వింటేజ్ అంటే హీరో పాత స్టైల్, పాత మేనరిజమ్స్, పాత ఎనర్జీని గుర్తుకు తెచ్చేలా ఉండడం. కానీ హరీష్ శంకర్ చెప్పిన వోల్టేజ్ అనే పదం చూస్తే, ఇందులో పవన్ కళ్యాణ్ ను మరింత పవర్ ఫుల్ గా, ఎనర్జిటిక్ గా, హై ఇంటెన్సిటీతో చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఇప్పటికే హరీష్-పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో వచ్చిన గబ్బర్ సింగ్ ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఆ సినిమాతో పవన్ కళ్యాణ్ కు మాస్ ఇమేజ్ మరింత బలపడిందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇప్పుడు అదే కాంబినేషన్ రిపీట్ అవ్వడంతో ఉస్తాద్ భగత్ సింగ్ పై అంచనాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. హరీష్ శంకర్ మాటలు చూస్తుంటే, ఈసారి ఆయన పాత ఫార్ములాను రిపీట్ చేయకుండా, పవన్ కళ్యాణ్ ను కొత్త యాంగిల్ లో చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే అభిమానులు కోరుకునే మాస్ ఎలిమెంట్స్ తో పాటు, మరింత హై ఎనర్జీ, యాక్షన్, స్టైల్ ను కలిపి ప్రజెంట్ చేసే అవకాశం ఉంది. మొత్తానికి వింటేజ్ అనే పదానికి బదులుగా వోల్టేజ్ అనే కొత్త ట్యాగ్ ను తీసుకురావడం ద్వారా సినిమాపై బజ్ ను మరింత పెంచారు హరీష్ శంకర్. ఇప్పుడు అభిమానులందరూ మూవీలో పవన్ కళ్యాణ్ ను ఏ రేంజ్ లో డైరెక్టర్ చూపిస్తారోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

# 2026లో తమన్నా బాలీవుడ్‌కే పరిమితమా?

మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ కి వెళ్లినా? సౌత్ సినిమాలో మధ్యలో కనిపించడం మాత్రం ఆపలేదు. వచ్చిన అవకాశాలను తెలివిగా సద్వినియోగం చేసుకుంది. తాజాగా అమ్మడి లైనప్ చూస్తే? కెరీర్ ఆసక్తికరమైన మలుపు తిరుగుతోందా? అన్న సందేహం మొదలైంది. దశాబ్ద కాలానికి పైగా సౌత్ ఇండియాలో ముఖ్యంగా టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా వెలిగిన భామ 2026లో మాత్రం పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితం కాబోతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ దాదాపు హిందీ చిత్రాలే . దక్షిణాదిలో కొత్త సినిమాలేవీ కమిట్ అయినట్లు కనిపించలేదు. దీంతో అమ్మడు మకాం పూర్తిగా ముంబైకి మార్చేసిందా అన్న చర్చ మొదలైంది. షాహిద్ కపూర్‌తో కలిసి నటిస్తోన్న ఓరోమియో ఆన్ సెట్స్ లో ఉంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలసి -వాన్ లోనూ నటించింది. ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇవి కాకుండా అజయ్ దేవగన్, సంజయ్ దత్ వంటి స్టార్ హీరోల సరసన రెంజర్ వంటి భారీ చిత్రాల్లోనూ ఛాన్స్ అందుకుంది. ఇవిగాక మరో రెండు మూడు చిత్రాలకు కమిట్ అవుతుందనే వార్తలు అంతకంతకు వేడెక్కిస్తున్నాయి. అంటే 2026 క్యాలెండర్ మొత్తం తమన్నా బాలీవుడ్ సినిమాలతో నిండినట్లే. ఒకప్పుడు తెలుగు, తమిళ భాషల్లో ఏడాదికి నాలుగైదు సినిమాలైనా అమ్మడు రిలీజ్ చేసేది. కానీ ఇప్పుడు అదే సౌత్ సినిమాలకు గ్యాప్ తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక్కడ రకరకాల కారణాలను విశ్లేషించొచ్చు. అవకాశాలు రాకపోవడం వల్ల కాకపోవచ్చు లేదా? వచ్చినా హిందీ చిత్రాలతో బిజీగా ఉండటం వల్ల అయినా డేట్లు కేటాయించలేకపోవచ్చు. తెలుగులో అమ్మడు చివరగా చేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడం కూడా ఒక కారణం కావొచ్చు. బాలీవుడ్ మేకర్స్ ఆమెలోని నటిని కొత్త కోణంలో ఆవిష్కరిస్తూ విభిన్నమైన పాత్రలు ఆఫర్ చేస్తుండటంతో హిందీ ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ స్టైల్‌పై శ్రీలీల అలాగే ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ పైన కూడా తమన్నా బాలీవుడ్ వెబ్ సిరీస్‌లతోనే బిజీగా ఉంది. గతంలో ఆమె నటించిన హిందీ సిరీస్‌లకు మంచి గుర్తింపు రావడంతో అక్కడ ఆమెకు భారీ రెమ్యునరేషన్ తో పాటు ప్రాధాన్యత ఉన్న పాత్రలు లభిస్తున్నాయి. ఈ క్రమంలోనే దక్షిణాది నుంచి వస్తున్న సాధారణ కమర్షియల్ సినిమాల కంటే, బాలీవుడ్‌లో కంటెంట్ ఉన్న చిత్రాలకే ఆమె ఓటు వేస్తోందని చెప్పొచ్చు. ఇప్పటి వరకూ కమిట్ అయిన హిందీ చిత్రాలు చూస్తే? 2026 సంవత్సరం తమన్నా కెరీర్‌లో హిందీ ఇయర్ అని చెప్పొచ్చు. అలాగని పూర్తిగా సౌత్ సినిమాలకు దూరంగా కాదు. సరైన అవకాశాలు వచ్చాయంటే? కాదనకుండా పనిచేస్తుంది. అందులో ఎఆంటి సందేహం లేదు. ఎందుకంటే తమన్నా? ఒకే భాషకు పరిమితమై పనిచేసే నటి కాదు. అమ్మడి ముందు అన్ని భాషలు సమానమే.



# నాలుగు కథలకు డైరెక్టర్లను
# సెట్ చేసే పనిలో హీరో!



ప్రస్తుతం ఎనర్జిటిక్ స్టార్ రామ్ తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉన్నారు. వరుసగా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి కమర్షియల్ సక్సెస్ మాత్రం ఆయనకు పడటం లేదు. ఆమధ్య రిలీజ్ అయిన - ఆంధ్రా కింగ్ తాలూకా- తోనైనా బౌన్స్ బ్యాక్ అవుతాడనుకుంటే?ఆ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హిట్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్ల పరంగా మాత్రం చిత్ర యూనిట్‌ను పూర్తిస్థాయిలో సంతృప్తి పరచలేదు. ఈ నేపథ్యంలో రామ్ రూటు మార్చి పక్కా కమర్షియల్ బ్లాక్ బస్టర్ కోసం ప్లానింగ్‌తో బరిలోకి దిగుతున్నాడు. తనకు నచ్చిన కథలను, విభిన్నమైన పాయింట్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తన స్టోరీ బ్యాంక్లో భద్రపరుచుకుంటాడు. సినిమా సినిమాకు మధ్య గ్యాప్ వచ్చినా? తన దగ్గర ఉన్న కథల్లో ఏది సమయానికి సరిపోతుందో? దాన్ని పట్టాలెక్కించడం ఆయన స్టైల్. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రస్తుతం రామ్ వద్ద నాలుగు కథలు సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. ఈ కథలు విభిన్న జోనర్లకు చెందినవి అట. దీంతో రామ్ టార్గెట్ ఫిక్స్ అయింది. తన దగ్గర ఉన్న నాలుగు కథలకు సరైన దర్శకులను సెట్ చేయడం. ప్రస్తుతం రామ్ ఆ పనిలోనే ఉన్నట్లు తెలిసింది. ఒక సినిమాకి వసూల్ ఎంత? కథ ఎంత బాగున్నా? దాన్ని వెండితెరపై ఆవిష్కరించే దర్శకుడు సమర్థుడైతేనే ఫలితం అద్భుతంగా ఉంటుంది. అందుకే ఏ దర్శకుడు ఏ కథకు న్యాయం చేయగలరు? అనే కోణంలో రామ్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నాడుట. ఇప్పటికే కొంతమంది సీనియర్ దర్శకులతో పాటు, కొత్త తరం ఆలోచనలున్న కుర్ర డైరెక్టర్లతో కూడా ఆయన చర్చలు జరుపుతున్నట్లు ఫిలిం నగర్ టాక్ నడుస్తోంది. గత కొన్నాళ్లుగా వరుస ఫ్లాపులు పలకరిస్తుండటంతో రామ్ ఇప్పుడు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేడు. అందుకే తన స్టోరీ బ్యాంక్‌లోని ఆ నాలుగింటిలో ఏది అత్యంత పవర్‌ఫుల్ కమర్షియల్ ఎలిమెంట్స్ కలిగి ఉందో దాన్నే ముందుగా సెట్స్ పైకి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఇలా హీరో స్వయంగా కథలను ఎంచుకుని వాటికి తగిన దర్శకులను వెతకడం అనేది అతడికి సినిమాపై ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతోంది. -ఇస్మార్ట్ శంకర్- వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత మళ్ళీ అలాంటి మేజిక్ రిపీట్ కాలేదు. దీంతో ఈసారి ప్రయోగాలు పక్కన పెట్టి బాక్సాఫీస్‌ను షేక్ చేసే బొమ్మనే దించాలని కంకణం కట్టుకున్నాడు. ఈ నాలుగు కథల్లో ఒకదానితో త్వరలోనే ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. రామ్ పోతినేని ప్లానింగ్ చూస్తుంటే ఈసారి ఆయన కొట్టే దెబ్బ మామూలుగా ఉండదనిపిస్తోంది. కమర్షియల్ హిట్ అనేది ఇప్పుడు ఆయన కెరీర్‌కు బూస్ట్ లాంటిది. తన సొంత కథా బలంతో రామ్ ఎలాంటి సంచలనం సృష్టిస్తాడో చూడాలి.

# టైటాన్స్ హ్యాట్రిక్.. కోల్‌కతాపై
# ఘన విజయం





అహ్మదాబాద్ : ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. శుక్రవారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన పోరులో టైటాన్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కోల్‌కతా నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(50 బంతుల్లో 86, 8ఫోర్లు, 4సిక్సులు) అర్ధసెంచరీతో అదరగొట్టాడు. కోల్‌కతా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్ బౌండరీలతో దుమ్మురేపాడు. చక్రవర్తి(2/34) రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. తొలుత కేకేఆర్.. నిర్ణీత ఓవర్లలో 180 రన్స్‌కు ఆలౌట్ అయింది. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమవుతూ విమర్శల పాలవుతున్న పాతిక కోట్ల ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ (55 బంతుల్లో 79, 7 ఫోర్లు, 4 సిక్సులు) ఎట్టకేలకు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంతో నైట్‌రైడర్స్ గౌరవప్రదమైన స్కోరుచేయగల్గింది. రబాడ(3/29), సిరాజ్(2/23) రాణించారు.

**గ్రీన్ ఎట్టకేలకు..**

సీజన్ ఆరంభం నుంచి బ్యాటింగ్ వైఫల్యాలతో నిరాశపరుస్తున్న కోల్"కథ'.. అహ్మదబాద్‌లోనూ మారలేదు. విధ్వంసకర ఓపెనర్ అలెన్‌ను కాదని సీఫర్ట్ (19)ను ఆడించినా ఫలితంలో మార్పు లేదు. సారథిగానే గాక బ్యాటర్‌గానూ విఫలమవుతున్న రహానే.. సిరాజ్ తొలి ఓవర్లో ఎదుర్కున్న మొదటి బంతికే సున్నాచుట్టగా ఫామ్‌లో ఉన్న రఘువంశీ (8), రబాడా బౌలింగ్‌లో కీపర్ బట్లర్ చేతికి చిక్కాడు. రెండు బౌండరీలు, ఒక ఫోర్ బాదిన సీఫర్ట్‌ను రబాడా పెవిలియన్‌కు పంపడంతో పవర్ ప్లేలో ఆ జట్టు 37/3తో నిలిచింది. ఈ దశలో గ్రీన్‌కు జతకలిసిన పావెల్ (27) కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. జీటీ బౌలర్లపై పావెల్ ఎదురుదాడికి దిగగా గ్రీన్ మాత్రం ఆచితూచి ఆడాడు. నాలుగో వికెట్‌కు 55 పరుగులు జతచేసిన ఈ జోడీని.. 11వ ఓవర్లో అశోక్ శర్మ విడదీశాడు. పావెల్ నిష్క్రమించాక బాదుడు బాధ్యతను గ్రీన్ భుజానికెత్తుకున్నాడు. రషీద్ ఓవర్లో 6, 4 బాదిన అతడు.. అశోక్ బౌలింగ్‌లో రెండు సిక్సులతో ఈ సీజన్‌లో తన తొలి అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. అనుకుల్ (9)తో ఐదో వికెట్‌కు 60 రన్స్ జోడించడంతో 14.3 ఓవర్లకు కేకేఆర్ 145/4తో పటిష్ట స్థితిలోనే కనబడింది. కానీ ప్రసిద్ధ్.. అనుకుల్‌ను ఔట్ చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. రింకూ (1), రమణ్‌దీప్ (17), నరైన్ తేలిపోయారు. చివరి 4 ఓవర్లలో ఆ జట్టు 32 రన్స్ మాత్రమే చేసి ఐదు వికెట్లను చేజార్చుకుంది.

**గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్**

సాయి సుదర్శన్ (22), కెప్టెన్ గిల్ మెరుపులు మెరిపించడంతో ఛేదనను జీటీ ధాటిగా ఆరంభించింది. అనుకుల్ మూడో ఓవర్లో 20 రన్స్ రాబట్టిన ఈ జోడీ.. కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా బౌలింగ్‌లోనూ దూకుడు ప్రదర్శించడంతో టైటాన్స్ స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. పవర్ ప్లే ఆఖరి ఓవర్‌లో సాయిని నరైన్ ఔట్ చేసినా మూడో స్థానంలో వచ్చిన బట్లర్ (25) ఆరంభం నుంచే ఫోర్లతో విరుచుకుపడ్డాడు. వరుణ్ 8ఓవర్లో భారీ సిక్స్ కొట్టిన బట్లర్.. అతడే వేసిన పదో ఓవర్లో తొలి బంతికి లాంగాన్‌లో గ్రీన్ చేతికి చిక్కడంతో జీటీ రెండో వికెట్ కోల్పోయింది. అయితే అప్పటికే క్రీజులో కుదురుకున్న గిల్.. నరైన్ ఓవర్లో సింగిల్‌తో మరో అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. సాయితో తొలి వికెట్‌కు 57, బట్లర్‌తో రెండో వికెట్‌కు 38 రన్స్ జతచేసిన అతడు.. మూడోవికెట్‌కు వాషింగ్టన్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫిఫ్టీ తర్వాత జోరు పెంచి భారీ షాట్లతో విరుచుకుపడ్డ జీటీ సారథి...లక్ష్యం దిశగా పయనించాడు. సాఫీగా సాగుతున్న సమయంలో అరోరా బౌలింగ్‌లో గ్రీన్ సూపర్ క్యాచ్‌తో గిల్ ఔటయ్యాడు. ఫిలిప్స్(19) ఔటైనా..తెవాటియా(7 నాటౌట్), షారుక్‌ఖాన్(0 నాటౌట్) గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు.

**సంక్షిప్త స్కోర్లు**

కోల్‌కతా: 20 ఓవర్లకు 180 ఆలౌట్ (గ్రీన్ 79, పావెల్ 27, రబాడా 3/29, సిరాజ్ 2/23);

గుజరాత్: 19.4 ఓవర్లలో 181/5(గిల్ 86, బట్లర్ 25, చక్రవర్తి 2/34, రమణ్‌దీప్ 1/5)

# తఖెల్లంబం కొత్త చరిత్ర..



**తఖెల్లంబం కొత్త చరిత్ర.. 13 ఏండ్ల తర్వాత జూడోలో పతకం భారత యువ జుడోకా ఇనుంగాంబి తఖెల్లంబం చరిత్ర సృష్టించింది. ఆసియా జూడో చాంపియన్‌షిప్‌లో 13 ఏండ్లుగా ఊరిస్తున్న పతకాన్ని ఆమె సాధించింది. చైనాలోని ఒర్డస్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా శుక్రవారం ముగిసిన మహిళల 70 కిలోల కాంస్య పోరులో తఖెల్లంబం..**

ఢిల్లీ : భారత యువ జుడోకా ఇనుంగాంబి తఖెల్లంబం చరిత్ర సృష్టించింది. ఆసియా జూడో చాంపియన్‌షిప్‌లో 13 ఏండ్లుగా ఊరిస్తున్న పతకాన్ని ఆమె సాధించింది. చైనాలోని ఒర్డస్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా శుక్రవారం ముగిసిన మహిళల 70 కిలోల కాంస్య పోరులో తఖెల్లంబం.. సరంత్సెత్సెగ్ (మంగోలియా)ను ఓడించి పతకం నెగ్గింది. తద్వారా 2013 తర్వాత ఈ టోర్నీ (అంగోమ్ అనితా ఛానుకు మెడల్)లో భారత్‌కు పతకం సాధించిన తొలి జుడోకాగా నిలిచింది. మొత్తానికి ఈ టోర్నీలో భారత్‌కు ఇది 16వ పతకం. తొలి రౌండ్ బై దక్కడంతో నేరుగా క్వార్టర్స్ ఆడిన తఖెల్లెంబం.. ఉజ్బెకిస్థాన్ ప్లేయర్ షిరింజన్ చేతిలో ఓడినా రెపిఛేజ్ రౌండ్‌లో మాల్దొకులొవ (కిర్గిస్థాన్)ను ఓడించి కాంస్య పోరుకు అర్హత సాధించింది.

## అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని

# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్...













**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నాగోల్ బాబు జాగ్జీవన్ రామ్ డ్రైవింగ్ సెంటర్ లో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు..రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని అధికారులు , వాహనదారులు , విద్యార్థులతో మంత్రి పొన్నం ప్రతిజ్ఞ చేయించి సంతకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ,జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రమేష్, డీటీసీ పుల్లేంల రవీందర్ గౌడ్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ,ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ , ఏసీపీ ఏ. కృష్ణయ్య గౌడ్, ఆర్టీఏ మెంబర్ శివలాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ,కామినేని హాస్పిటల్ డాక్టర్స్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.జీవితంలో రోడ్డు భద్రతా పై అవగాహన ముఖ్యమైన అంశం.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అరైవ్ అలైవ్ కార్యక్రమం చేపట్టింది..చిన్న చిన్న పొరపాట్ల వళ్ళనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి..మరణాలు సంభవిస్తున్నాయి.. చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి..రోడ్డు భద్రత పై 4 జు లు అవసరం,ఎడ్యుకేషన్ (ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలి) ఇంజనీరింగ్ ( రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్ గుర్తించి తొలగించడం) ఎన్ఫోర్స్మెంట్ ( రోడ్డు నిబంధనలు పాటించని వారిపై పెనాల్టీ ద్వారా శిక్ష) రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితుడిని గంట లోపు హాస్పిటల్ లో అడ్మిట్ చేస్తే 25 వేల నగదు తో కూడిన రహవీర్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది సంవత్సరానికి 5 సార్లు వరకు రహవీర్ అవార్డు తీసుకోవడానికి అవకాశం ఉంది.నాలుగు ప్రాణాలు కాపాడితే వచ్చే జీవిత సంతృప్తి వేరు.. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలు రోడ్డున పడి దీనస్థితి ఎదుర్కొంటున్నాయి..

ప్రజల సహకారం లేకపోతే అది విజయవంతం కాదు..

డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలి..జీవితంలో ఉజ్వల భవిష్యత్తు కి ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..

భవిష్యత్ లో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి అందరూ కంకనబద్ధులు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## పార్లమెంట్‌లో కీలక చర్చల వేళ ప్రజా ప్రతినిధులతో

# బోక్క బాల్‌రెడ్డి భేటీ..









**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 17:** దేశ ప్రజాస్వామ్యానికి దేవాలయమైన పార్లమెంట్ భవనాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు బోక్క బాల్‌రెడ్డి సందర్శించారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు మరియు దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చలు జరుగుతున్న కీలక సమయంలో ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి గ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

అనంతరం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు మరియు కీలక నేతలను కలిసి ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలు, తెలంగాణ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.

**ఈ సందర్భంగా బోక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ:**

"మహిళా సాధికారతకు మరియు దేశ ప్రజాస్వామ్య బలోపేతానికి బాటలు వేసే 33 శాతం రిజర్వేషన్ల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. చారిత్రాత్మక చర్చలు జరుగుతున్న వేళ పార్లమెంట్‌ను సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఎంపీ డీకే అరుణమ్మ మరియు ఇతర జాతీయ నాయకులతో జరిగిన చర్చలు ప్రజా సేవలో మరింత ఉత్సాహంతో పని చేయడానికి నాకు స్ఫూర్తినిచ్చాయి," అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఇటువంటి కీలక ఘట్టాలను ప్రత్యక్షంగా వీక్షించడం తనపై బాధ్యతను మరింత పెంచిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com